సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
మంగళవారం | 28 | జనవరి | 2025 | పేజీలు : 18



## పదోన్నతి అర్హత పరీక్షను పరిశీలించిన సిపి



2 లో



# యధేచ్ఛగా తోడేస్తున్నారు...!

- చీకటి మాటున ఇసుక దందా
- రెచ్చిపోతున్న ఇసుకాసురులు
- తెర వెనుక చక్రం తిప్పుతున్న అధికార పార్టీ నేతలు
- అక్రమార్కులకు పరోక్షంగా సహకారం
- భారీ యంత్రాల సహాయంతో ఇసుక తవ్వకాలు
- సొరంగాలను తలపిస్తున్న ఇసుక ర్యాంప్‌లు

వెంకటాపురం నూగూరు జనవరి 27 సూర్య మేజర్ న్యూస్: ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం నిర్వహించాల్సిన ఇసుక ర్యాంపులో కొందరి స్వార్థం కారణంగా అనేక అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రభుత్వ నిబంధనలను సక్రమంగా అమలు చేయాల్సిన అధికార యంత్రాంగం అవేమీ పట్టించుకోవడం లేదు ములుగు జిల్లా వెంకటాపురం మండలం సూరవీడు, చొక్కాల ఇసుక ర్యాంప్ లు అక్రమాలకు అడ్డాగా మారాయి.ఇసుక రావాణాకోసం నది లోపలకు కిలోమీటర్లకు పైగా రహదారి నిర్మించారు ప్రైవేటు సొసైటీ సభ్యుల సైన్యం పెట్టుకొని అటువైపు ఎవరు వెళ్లకుండా కపలాకాస్తున్న పరిస్థితులు ఉన్నాయి.

### గుత్తేదారుల చేతుల్లోకి....

నడికుడి గ్రామ పంచాయతీలోని నందులచెలక గ్రామ సమీ పంలో ప్రభుత్వం అధికారికంగా ఓ ఇసుక ర్యాంపును ఏర్పాటు చేసింది. కొందరు గిరిజన మహిళల సభ్యులతో ఓ సొసైటీని ఏర్పాటు చేసి నిర్వహణ బాధ్యత లను అప్పగించారు. గోదావరి మిగతా 2లో..

## కమలాపూర్ లో ఘోర రోడ్డు ప్రమాదం

ఆర్టీసీ బస్సు - టాటా ఏసీ ట్రాలీ ఢీ

ఒకరు మృతి,10 మందికి తీవ్ర గాయాలు, ఎంజీఎం కు, తరలింపు

2 లో





2 లో

మున్సిపాలిటీగా మారిన

## స్టేషన్ ఘనపూర్

- ఫలించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషి
- నెరవేరిన నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ
- నేటి నుండే అధికారికంగా అమలులోకి
- సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే



2 లో

## కాజీపేట బస్ స్టాండ్, కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుకు కృషి చేయాలి

రైల్వేస్టేషన్ నుండి బోడగుట్ట వైపున ఫుట్ ఓవర్ బ్రిడ్జిని, రైల్వే స్టేషన్ సమీపంలో రోడ్డు అండర్ బ్రిడ్జిని మంజూరు చేయాలి

రైల్వే జిఎం ను కలిసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి , ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య



## కమలాపూర్ లో ఘోర రోడ్డు ప్రమాదం



కమలాపూర్ జనవరి 27 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండలం గూడూరు అంబాల గ్రామాల మధ్య ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్ - వ్యవసాయ కూలీలతో వెళుతున్న టాటా ఏసీ వాహనం ఢీకొన్న ఘటనలో మౌలానా బీ అనే మహిళా కూలీ మృతి చెందగా,పది మంది గాయపడ్డారు. చికిత్స కోసం ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామానికి, కూలి పనుల కోసం వచ్చిన హసన్పర్తి మండలం చింతగట్టు దగ్గర మునిపల్లి గ్రామానికి చెందిన 20 మంది కూలీలు పనిని ముగించుకుని వారి స్వగ్రామమైన చింతగట్టు మునిపల్లికి టాటా ఏసి ఏపీ 24 టిఏ 9122 నెంబర్ గల వాహనంలో తిరిగి వెళ్తుండగా గూడూరు - అంబాల గ్రామాల మార్గం మధ్యలో హనుమకొండ నుండి కమలాపూర్ వెళ్తున్న ఏపీ 29 జెడ్ 1508 నెంబర్ గల ఆర్టీసీ బస్సును కూలీలతో వెళ్తున్న టాటా ఏసి ఎదురుగా వెళ్లి ఢీ కొట్టగా ప్రమాదం జరిగింది.ఈ ఘటనలో మొత్తం 20 మంది కూలీలు ఉండగా ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. మరో 10 మందికి తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన జరిగిన ప్రదేశానికి సమీపంలో ఉన్న గూడూరు గ్రామానికి చెందిన కొంతమంది యువకులు యాక్సిడెంట్ జరిగిన విషయం తెలియడంతో వెంటనే అక్కడికి చేరుకొని గాయపడిన కూలీలను అంబులెన్స్ ద్వారా గాయపడిన వారందరినీ వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లు కమలాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ తెలిపారు. కాగా ఎంజిఎం లో చికిత్స పొందుతూ మౌలానా బీ అనే మహిళా కూలీ మృతి చెందారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మిర్చి పంట సాగుపై రూపొందించిన సిడిని ఆవిష్కరించిన

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, జనవరి 26 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో మిర్చి పంట సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించుటకు పాటల రూపంలో రూపొందించిన సిడి ని ఖిలా వరంగల్ లోని కుష్మహల్ గణతంత్ర దినోత్సవం వేడుకల వేదిక వద్ద జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆవిష్కరించారు. డీసీపీ రవీందర్, వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి, డిపిఆర్ఓ అయ్యూబ్ అలీ, అడిషనల్ పిఆర్ఓ ప్రేమలత, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ సంగీత లక్ష్మి, తెలంగాణ సాంస్కృతిక సారధి బృంద నాయకులు నెల్లుట్ల సుమన్ జూపాక శివ, టి ఎస్ ఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా తోడేస్తున్నారు..!



మొదటి పేజీ తరువాయి..

ర్యాంపు నుంచి రెండు లక్షల 50 వేల క్యూబిక్ మీటర్ల ఇసుకను కూలీల సహాయంతో తీసుకెళ్లడానికి గిరిజన మహిళా సొసైటీకి అనుమతులు మంజూరు చేశారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. అసలు కథ కొద్దిరోజుల నుంచి ప్రారంభమైంది. ప్రస్తుతం నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇసుక ర్యాంపు నిర్వహణ సాగుతోంది. గోదావరి నది ఒడ్డున ఉన్న ఈ ఇసుక ర్యాంపు కొందరు గుత్తేదారుల చేతుల్లోకి వెళ్లింది. ఇక్కడ వారు ఆడిందే ఆట, పాడిందే పాటగా తయారైంది.

### సొరంగాలను తలపించేలా

ఈ ఇసుక ర్యాంప్లో కూలీల సహాయంతో ట్రాక్టర్లలో ఇసుక నింపాలనేది ప్రభుత్వ నిబంధన. ఇక్కడ మచ్చుకైనా కానరావడం లేదు. గుత్తేదారులు రాత్రిపూట యంత్రాల సాయంతో ఇసుకను తోడేసి టిప్పర్లలో తరలిస్తున్నారు. ఇలా ఇసుక తోడటంతో గోదావరి పరివాహక ప్రాంతంలో అనేక చోట్ల సొరంగా లను తలపించేలా పరిస్థితి తయారైంది. గుత్తేదారులు ముందుచూపుతో వేలాది టన్నుల ఇసుకను ఒడ్డుకు చేర్చి ఆన్లైన్లో పెట్టారు . టిప్పర్లు, యంత్రాలు యథేచ్ఛగా గోదావరి నదిలో తిరగడానికి ఆక్రమంగా ఓ రోడ్డునే నిర్మించారు. ఇసుక డంపింగ్ రాత్రి సమయంలో యంత్రాలతో చేపడుతున్న అధికారులు అడ్డుకున్న దాఖలాలు కనిపించడం లేదు స్థానిక ప్రజాప్రతినిధుల అధికారులు అండదండలతో ఇసుక అక్రమార్కులు చెలరేగిపోతున్నారు అనే ఆరోపణలు ఉన్నాయి. చొక్కాల ఇసుక రీచ్ అక్రమాల వెనుక అధికార పార్టీకి చెందిన ఓ కీలక నేత ప్రమేయం ఉందన్న ఆరోపణలు బలంగా



వినిపిస్తున్నాయి.యంత్రాలను వినియోగిస్తూ ఇసుక తవ్వకాలు జరపడం వల్ల నదీ పరివాహక ప్రాంతంలో వ్యవసాయం దెబ్బతినడంతో పాటు, పర్యావరణ సమతుల్యానికి విఘాతం కలుగుతోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### అధికార పార్టీకి చెందిన

మాజీ కీలక నేత కావడంతోనే ఇసుక మాఫియా రెచ్చిపోతోందని, ఆరోపణలు ఉన్నాయి ఏజెన్సీ చట్టాలని ఉల్లంఘిస్తూ యంత్రాలను ఉపయోగిస్తూ స్టాక్ పాయింట్ కు ఇసుకను తరలించి లోడింగ్ చేపడుతున్నారు ప్రమాదపు స్థాయిలో గోతులు ఏర్పడిన మాకేం సంబంధం అనే రీతిలో వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం పట్టించుకోని భారీ వాహనాలతో ఇసుక తవ్వకాలను అరికట్టాలని అధిక లోడుతో వెళ్తున్న లారీలను కట్టు దిట్టం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కాజీపేట బస్ స్టాండ్, కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుకు కృషి చేయాలి

హనుమకొండ , జనవరి 27, మేజర్ న్యూస్ సూర్య: కాజీపేట బస్టాండ్ కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుకు కృషి చేయాలని కోరుతూ సోమవారం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య లు సికింద్రాబాద్ లోని రైల్వే భవన్ లో సౌత్ సెంట్రల్ రైల్వే జోన్ జిఎం అరుణ్ కుమార్ జైన్, డీజీఎం ఉదయ్ నాథ్ కోట్ల తో సమావేశం అయ్యారు. ఖాజీపేట రైల్వే డివిజన్, కాజీపేట ఆవరణలో నూతన బస్ స్టాండ్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. రెండో అతిపెద్ద నగరమైన వరంగల్ నుంచి హైదరాబాద్ కు వెళ్లాలంటే కాజీపేట మీదుగా వెళ్లాల్సి ఉంటుందని ప్రజా రవాణా దృష్ట ప్రజలు సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బస్టాండ్ కోసం ఎన్నో ఏళ్లుగా ప్రజలు కోరుతున్న గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. కాజీపేట విస్తృతమైన రైల్వే కనెక్షన్లతో కీలకమైన జంక్షన్ కాజీపేట అని పేర్కొన్నారు. ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులకు సేవలు అందిస్తుందని తెలిపారు. రైలు ప్రయాణాల తర్వాత వారి స్వస్థలాలకు చేరుకోవడానికి ఆర్టీసీ బస్సులపై ఆధారపడతారని, ఈ బస్టాండ్ వ్యాపారస్తులు, ఉద్యోగులు, విద్యార్థులు , చిన్న తరహా పరిశ్రమల వారి రోజువారీ ప్రయాణానికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కాజీపేట ప్రధాన రహదారి వెంట ఉన్న రైల్వే స్థలాన్ని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకి కేటాయిస్తే రాష్ట ప్రభుత్వం నూతన బస్ స్టేషన్ నిర్మాణానికి నిధులు కేటాయించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. బోడగుట్ట ప్రాంతానికి దాదాపు ఒక కి.మీ దూరంలో ఉన్న ప్రసిద్ధ దర్గా హజ్రత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబానీ ఉందని తెలిపారు. భారతదేశం నలుమూలల నుండి వేలాది మంది ప్రజలు ఈ దర్గాను సందర్శిస్తారని తెలిపారు. రైల్వేస్టేషన్ నుండి బోడగుట్ట వైపున ఫుట్ ఓవర్ బ్రిడ్జిని, రైల్వే సమీపంలోని రోడ్డు అండర్ బ్రిడ్జిని మంజూరు చేయాలని రెల్వే జీఎంను అభ్యర్థించారు. ఖాజీపేట ప్రజల కోరిక కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా పై అంశలపై జీఎం అరుణ్ కుమార్ జైన్ సానుకూలంగా స్పందిస్తూ కాజీపేటలో బస్టాండ్ నిర్మాణానికి స్థల కేటాయింపు విషయాన్నీ పరిశీలిస్తానని, అలాగే ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ మరియు రోడ్ అండర్ బ్రిడ్జ్ నిర్మాణానికి అతి త్వరలో మంజూరు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.





## ఉత్తమ సేవ పురస్కారం అందుకున్న పంచాయతీ సెక్రటరీ బి రమాదేవి



ఏటూరునాగారం.జనవరి 27 మేజర్ సూర్య న్యూస్: మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ ఏటూరు నాగారం పంచాయతీ కార్యదర్శి గా 18నెలలు గా విధులు నిర్వహిస్తున్న రమాదేవి కి ఉత్తమ సేవ పురస్కారం లభించింది. ఆదివారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోనీ తంగేడు మైదానంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పంచా యతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ,స్త్రీ శిశు సంక్షేమ మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ శబరిష్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని రమాదేవి కి ఇస్తూ అభినందించారు. తనకు అవార్డు రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. పురస్కారం అందుకున్న రామాదేవి ని పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, సాయిబాబా దేవాలయం కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ ప్రజలు అభినందించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన కాకులమర్రి లక్ష్మణ్ బాబు




ఏటూర్ నాగారం. జనవరి 27.మేజర్ న్యూస్ సూర్య :ఏటూరునాగారం మండలకేంద్రం లోని మానస పెల్లి గ్రామానికి చెందిన గంపల రవి అనారోగ్యంతో మృతి చెందగా మండల కమిటీ ద్వారా విషయం తెలుసుకున్న ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మృతుని కుటుంబానికి దహన సంస్కారాలకు 5.000 ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి పట్టణ అధ్యక్షులు ఎండి ఖాజా పాషా,కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు కాళ్ల రామకృష్ణ,గండేపెల్లి నర్సయ్య బట్టు రమేష్,కన్నెబోయిన రాజు యాదవ్,ఆలం సంతోష్,దాసరి తిరుపతి, పెయ్యాల బిక్షపతి,జాకటి లాలయ్య,కర్రీ రవి,గొట్టే రవి, గొట్టే శ్రీను,మాధరి కృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది

## యువతకు క్రీడా సామగ్రి పంపిణీ



గీసుగొండ జనవరి 26 మేజర్ న్యూస్ (సూర్య): 15వ డివిజన్ గొర్రెకుంటకు చెందిన యువతకు కాంగ్రెస్ నాయకులు,ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి అండగా నిలిచారు.యువకులు వ్యసనాల వైపు మళ్లకుండా క్రీడలపైపు దృష్టి సారించడానికి అల్లం బాలకిషోర్ రెడ్డి సౌజన్యంతో క్రీడా సామాగ్రిని అందజేసినట్లు కాంగ్రెస్ జిల్లా నాయకులు వీరగోని రాజ్ కుమార్, మర్రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా యువతకు వాలీబాల్,టెన్నిస్,హెడ్ లైట్, మెటీరియల్ ను వారు అందచేశారు. కార్యక్రమంలో యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట పురపాలక సంఘం ప్రత్యేకాధికారిగా అదనపు కలెక్టర్ సంధ్యారాణి




వర్ధన్నపేట,27జనవరి(మేజర్ న్యూస్ సూర్య): వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంధ్యారాణిని వర్ధన్నపేట పురపాలక సంఘం ప్రత్యేకాధికారిగా నియమిస్తూ రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఆదివారంతో మున్సిపాలిటీ పాలకవర్గం గడువు ముగియడంతో ఆదివారం అర్ధరాత్రి నుండి మున్సిపాలిటీలకు ప్రత్యేకాధికారుల నియమించారు.అందులో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ సోమవారం మున్సిపాలిటీ ప్రత్యేకాధికారిగా బాధ్యతలు చేపట్టారు.అయితే తెలంగాణలో 2020 జనవరి 22న మున్సిపాలిటీ ఎన్నికలు జరగగా అదే నెల 27న మున్సిపాలిటీలకు కొత్త పాలకవర్గాలు ఏర్పాటయ్యాయి.ఆదివారం నాటికి ఐదేళ్లు పూర్తి కావడంతో ప్రత్యేక పాలనను కొనసాగించనున్నారు.

## మస్జిద్ ఏ ఫాతిమ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



గణపురంరూరల్, జనవరి 27 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రానికి చెందిన వోల్వో డ్రైవర్ అన్వర్ పాషా ఇటీవల ఓసి త్రీ లో జరిగిన ప్రమాదంలో మృతిచెందగా ఆయన కుటుంబానికి సోమవారం మండల కేంద్రంలోని మజీద్ ఏ ఫాతిమా నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో రూ.31,000 వేల ఆర్థిక సహాయాన్ని అన్వర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం అన్వర్ కుటుంబ సభ్యుల్ని పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటి అసోసియేట్ ప్రెసిడెంట్ ఎండి అబ్దుల్ రజాక్, కోశాధికారి ఇంకిషాఫ్ అలి, ఉపాధ్యక్షులు సైదుల్ పాషా , షేక్ జాని, సభ్యులు షేక్ ఇబ్రహీం, ఎండి అయ్యూబ్ షేక్ యాకూబ్ లు పాల్గొన్నారు.

## గీతా కార్మికుడికి గాయాలు ఆసుపత్రికి తరలించిన గ్రామస్థులు



వర్ధన్నపేట,27జనవరి(మేజర్ న్యూస్ సూర్య): తాటి చెట్టుపై నుండి జారి పడి కల్లు గీతా కార్మికుడికి గాయాలయ్యాయి. వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామానికి చెందిన సట్ల రఘు (30) అనే గీతా కార్మికుడు రోజు మాదిరిగా వృత్తిలో భాగమైన కల్లు గీసేందుకు తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు జారి పడి తీవ్ర గాయాలు అయ్యాయి.దీంతో గాయాలపాలైన గీతా కార్మికుడిని అక్కడే ఉన్న గీతా కార్మికులు,గ్రామస్థులు వెంటనే చికిత్స నిమిత్తం వరంగల్ లోని ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. పేద కుటుంబానికి చెందిన గీతా కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు,బాధిత కుటుంబ సభ్యులు కోరారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన పాక్స్ చైర్మెన్ శ్రీధర్




గీసుగొండ జనవరి 27 మేజర్ న్యూస్ (సూర్య) సోమవారం గీసుగొండ మండల కేంద్రంలో సొసైటి చైర్మెన్ రడం శ్రీదర్ సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి,ప్రభుత్వ అధికారులకు,ప్రజలకు వారధిగా సూర్య దినపత్రిక ప్రజల మన్ననలు పొందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కర్ణకంటి రఘు, వరిగల రాజు,భరత్, స్కైలాబ్ రైతులు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముగ్గురికి సమాజసేవ శిక్ష

వరంగల్ లీగల్: 27 జనవరి :మేజర్ న్యూస్ (సూర్య): మద్యం సేవించి వాహనాన్ని నడిపిన బొద్దుల కృష్ణ, గుగులోతు హుస్సేన్ ,అంగోతు రాజులకు రెండు రోజులు సమాజ సేవ చేయాలని శిక్ష విధిస్తూ ఇక్కడి రెండవ శ్రేణి న్యాయమూర్తి కే.రాజశేఖర్ రెడ్డి సోమవారం తీర్పు వెలువరించారు. వివరాలు ఇలాఉన్నాయి. కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నగర పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ సిఐ పి. నాగబాబు ఆధ్వర్యంలో శని ,ఆదివారాల్లో పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో పైన పేర్కొన్న వాహనదారులు మద్యం సేవించి వాహనం నడుపుతుండగా పోలీసులకు దొరికిపోయారు. శ్వాస పరీక్ష నిర్వహించిన అనంతరం సదరు వ్యక్తులు అధిక మోతాదు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లుగా నిర్ధారణ అనంతరం కేసు నమోదు చేసిన ట్రాఫిక్ పోలీసులు సోమవారం కోర్టులో హాజరు పరిచారు.విచారణ అనంతరం సదరు వ్యక్తులు అధిక మోతాదులో మద్యం సేవించి వాహనం నడపడం మోటారు వాహన చట్టం ప్రకారం నేరంగా పేర్కొంటూ రెండు రోజులు సమాజ సేవ చేయాలని న్యాయమూర్తి శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.కోర్టు ట్రాఫిక్ కానిస్టేబుల్ బి. కుమార్ సదరు వ్యక్తులను కోర్టులో హాజరు పరచగా, న్యాయమూర్తి విధించిన శిక్షను అమలుపరిచే క్రమంలో ఆ వ్యక్తులను కాజీపేట సర్కిల్ మున్సిపల్ కమీషనర్ ముందు హాజరు పరిచారు

## ఉత్తమ సామాజిక సేవకురాలుగా డాక్టర్ అనితా రెడ్డి

### ఘనంగా సన్మానించిన భీమారం లయన్స్ క్లబ్



ఐనవోలు ,27జనవరి(మేజర్ న్యూస్ సూర్య); కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్ అండ్ అడ్వైజర్,అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డిని బెస్ట్ సోషల్ సర్వీసర్ గా భీమారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.సోమవారం హన్మకొండ భీమారంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ లయన్స్ మెంబర్ మనోహర్ రావు,క్లబ్ మెంబర్స్ రవీందర్ రావు తదితరుల చేతుల మీదుగా డాక్టర్ అనితా రెడ్డి ని బెస్ట్ సోషల్ ఆక్టివిస్ట్ గా ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ డాక్టర్ అనితా రెడ్డి ప్రజలకు వందల సంఖ్యలో గ్రామస్థాయి నుండి నగర,రాష్ట్రస్థాయి వరకు అవగాహన సదస్సులు,అనాథలకు, దివ్యాంగులకు,వృద్ధులకు,మహిళలకు , అవసరార్ధులకు గత 30 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను బెస్ట్ సోషల్ ఆక్టివిస్ట్ గా గుర్తించి సన్మానించామని తెలిపారు.డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వారు గుర్తించడం అంటే అది ఎంతో గౌరవప్రదమైనదిగా భావిస్తున్నానని,సంతోషంగా ఉందన్నారు.ఇక ముందు కూడా తనకు చేతనైనంత మంచి పనులు సమాజానికి, అవసరార్ధులకు చేస్తానని డాక్టర్ అనితా రెడ్డి తెలిపారు.

# ఇదే స్ఫూర్తితో అధికార యంత్రాంగం పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 27 మేజర్ న్యూస్: జిల్లాలో ప్రతిష్టాత్మక నాలుగు పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు జారీ ప్రక్రియ విజయవంతంగా అమలు చేయడంలో భాగస్వాములైన గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న ప్రభుత్వ యంత్రాంగం ఇదే స్ఫూర్తితో పనిచేయాలని వారి సేవలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అభినందించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం ఈ నెల 16 నుండి 20 తేదీ వరకు క్షేత్రస్థాయి విచారణ, 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహణలో ప్రజల సహకారం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకాలను విజయవంతంగా అమలు చేయడానికి అధికారుల కృషి ప్రతిష్టాత్మక పనితీరును కలెక్టర్ ప్రశంసించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో ప్రభుత్వ ఆశయం మేరకు ప్రతి ఒక్కరి కృషి ప్రశంసనీయమని, భవిష్యత్తులో ఇలాంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన పేదలకు అందించడంలో స్ఫూర్తితో పనిచేయాలని ఆయన సూచించారు. సంక్షేమ కార్యక్రమాలకు లబ్ధిదారుల ఎంపిక నిరంతరం ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందచేయుటలో ఒక టీము గా ప్రతి ఒక్కరు ఐకమత్యంతో వ్యవహరించాలని పేర్కొన్నారు. ఉద్యోగి సేవాకాలంలో పేదలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించడంలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ప్రజల మన్ననలు పొందాలని, అదే ప్రతి ఉద్యోగికి ఆశీర్వాదమని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేయాలి

## కలెక్టర్ రాహుల్ శర్మ

## పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్, ఆవిష్కరణ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 27 మేజర్ న్యూస్: ఉద్యోగులు విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్, ప్రత్యేక అధికారి, చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య కార్యనిర్వహణాధికారి, అదనపు బాధ్యతల అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్ అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ అశోక్ కుమార్ రెవెన్యూ డివిజనల్ అధికారి రవి, సంఘ జిల్లా అధ్యక్షులు రామకరవీందర్ ,ఉపాధ్యక్షులుదేవేందర్ కోశాధికారి రాజ్ కుమార్ ,కార్యవర్గ సభ్యులు శ్రీనివాసాచారి, పవనసూరి రిషిత ,కరుణ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ సత్య శారద

వరంగల్, జనవరి 27, మేజర్ న్యూస్ సూర్య: వచ్చే ఫిబ్రవరి 3 నుండి ప్రారంభమయ్యే ఇంటర్ ప్రయోగ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించడానికి జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య అధికారులను శారద ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్ ప్రయోగ పరీక్షలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఇంటర్మీడియేట్ బోర్డు ఆదేశాల మేరకు ఫిబ్రవరి 3 నుండి జిల్లాలో ఇంటర్ ప్రయోగ పరీక్షలు ప్రారంభించబ డుతాయని తెలిపారు. నాలుగు విడుతల్లో జరిగే పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 1496 మంది ప్రథమ సంవత్సరం, 3484 మంది






ద్వితీయ సంవత్సరము విద్యార్థులు మొత్తం 4980 మంది ప్రయోగ పరీక్షకు హాజరు కానున్నారని పేర్కొన్నారు. ఈ సారి ప్రయోగశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఇంటర్ బోర్డు నుండి పర్యవేక్షించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలోని రెవెన్యూ, విద్యుత్, ఆర్టీసీ, విద్య, వైద్య శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ ఎటువంటి లోటుపాట్లు లేకుండా పరీక్షల నిర్వహణ పకడ్బందీ గా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పరీక్షలు ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలా నిర్వహిస్తున్నం దున విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు జరగకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్, జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి(ఇన్చార్జి) మాధవ రావ్,డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డీఓలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీగా మారిన స్టేషన్ ఘనపూర్

స్టేషన్ ఘనపూర్, జనవరి27,మేజర్ న్యూస్(సూర్య): ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో నెరవేరిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్, శివునిపల్లి, చాగల్ గ్రామాల ప్రజలు అనేక సందర్భాలలో స్టేషన్ ఘనపూర్ గ్రామ పంచాయతీని మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయాలని అప్పుడే నియోజకవర్గ కేంద్రం అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారాని తెలిపారు. 2023 ఎన్నికల సమయంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రాన్ని మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయిస్తానని నియోజకవర్గ ప్రజలకు స్పష్టమైన హామీ ఇచ్చానని ఇందుకోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అనేకసార్లు కలిసి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రాన్ని మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయాలని కోరడం జరిగిందని అన్నారు. ఆ కోరిక మేరకే శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. సోమవారం గవర్నర్ ఆమోదంతో స్టేషన్ ఘనపూర్ గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా అధికారి కంగా అమల్లోకి తీసుకువస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని వెల్లడించారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీని ఘనంగా ప్రారంభించుకోనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం గ్రేటర్ వరంగల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డికి స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కమిషనర్ గా అదనపు బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు. ఈ విషయంలో సహకరించిన జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, జిల్లా మంత్రులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే స్టేషన్ ఘనపూర్ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల అభీష్టం మేరకు తన కోరిక మేరకు స్టేషన్ ఘనపూర్ ను మున్సిపాలిటీగా ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పదోన్నతి అర్హత పరీక్షను పరిశీలించిన సిపి

హనుమకొండ సూర్య ప్రతినిధి ,జనవరి 27, మేజర్ న్యూ సూర్య: హెడ్ కానిస్టేబుళ్లకు ఏ. ఎస్. ఐగా పదోన్నతికై మడికొండ పోలీస్ శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన అర్హత పరీక్షను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం పరిశీలించారు. భద్రాద్రి, కాళేశ్వరం జోన్ల పరిధిలో వివిధ పోలీస్ స్టేషనలలో విధులు నిర్వహిస్తున్న 108 సివిల్ హెడ్ కానిస్టేబుల్లకు అందజేసే ఏ. ఎస్. ఐ పదోన్నతికై సిటీ పోలీస్ శిక్షణ కేంద్రంలో అర్హత పరీక్షలు ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలో అర్హత సాధించిన హెడ్ కానిస్టేబుల్ కు ఏ. ఎస్ ఐ గా పదోన్నతి కల్పించడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణార్థుల సౌకర్యం కోసం నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్





బోధన బోర్డు లను పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. కార్యక్రమంలో నాల్గవ పటాలం కమాండెంట్ రాంప్రకాష్, అదనపు డీసీపీ రవి, వైస్ ప్రిన్సిపాల్ రమణబాబు, ఇన్స్ స్పెక్టర్లు రవికుమార్,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# వెంటిలేటర్ల ఏర్పాటుతో జిల్లా ఆస్పత్రిలో అత్యవసర సేవలు

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### కలెక్టర్ రాహుల్ శర్మ

### జిల్లా ప్రధాన ఆసుపత్రిలో వెంటిలేటర్ల ప్రారంభం

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 27 మేజర్ న్యూస్: వెంటిలేటర్ల ఏర్పాటుతో జిల్లా ఆస్పత్రిలో అత్యవసర సేవలు పూర్తిస్థాయిలో అందించడం జరుగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ లు అన్నారు. జిల్లా ఆసుపత్రిలో ఆరోగ్య సేవలను మెరుగుపరిచే దిశగా హెచ్డీఎఫ్సీ బ్యాంక్ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ ఆర్) నిధులతో అందించిన కొత్త వెంటిలేటర్లును శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ లు సోమవారం



ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వెంటిలేటర్ల ప్రారంభం ద్వారా అత్యవసర వైద్య సేవలు మరింతగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ద్వారా 32 లక్షల విలువైన వెంటిలేటర్లు ఇవ్వడం పట్ల అభినందించారు. మన జిల్లాతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల నుండి వైద్య సేవలకు ప్రజలు పెద్ద ఎత్తున వస్తుంటారని, అత్యవసర వైద్య సేవలకు ఎం ఆర్ ఐ పరికరం ఇవ్వాలని 2 నెలల క్రితం




వెంటిలేటర్లు ఇవ్వాలని ప్రతిపాదనలు ఇవ్వగా హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ సి ఎస్ ఆర్ నిధులతో వెంటిలేటర్లు మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ ప్రాంత ప్రజలకు వైద్య సేవల్లో భాగస్వాములయినందుకు అభినందించారు. ఏదైనా అత్యవసర సేవలకు వచ్చిన వ్యాధి గ్రస్థులు, ప్రమాదాల్లో గాయపడిన వ్యక్తులకు అత్యవసర వైద్య సేవలు అందించడానికి ఈ పరికరాలు చాలా ఉపయోగకరమని తెలిపారు. ఎం ఆర్ ఐ పరికరం చాలా అవసరం ఉందని, మంజూరుకు ప్రతిపాదనలు ఇస్తామని బోర్డు నుండి అనుమతి ఇవ్వాలని సూచించారు. అంతకు ముందు ఐ సి యూ యూనిట్ ను పరిశీలించి,



చికిత్స పొందుతున్న వ్యాధి గ్రస్థులకు అందుతున్న వైద్య సేవల గురించి పేసెంట్స్ ను అడిగి తెలుసుకున్నారు.హెచ్ డి ఎఫ్ సి రీజినల్ హెడ్, వేంకటేశ చల్లవార్ మాట్లాడుతూ 7 గ్రామాల్లో పాఠశాలలకు డిజిటల్ తరగతులకు పరికరాలు ఇచ్చామని, 9 మరుగుదొడ్లు, మత్స్యకారులకు బోట్లు, లైఫ్ జాకెట్లు, నెట్లు, సోలార్ లైట్లు ఇచ్చామని సంవత్సరం నుండి ఈ జిల్లాలో హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు సి ఎస్ ఆర్ నిధులు ఇస్తున్నామని, భవిష్యత్ లో మరిన్ని పరికరాలు ఇచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు.140 స్వయం సహాయక సంఘాలకు 2 కోట్లు, రైతులకు 6 కోట్లు నిధులు ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ హెచ్డిఎఫ్ సి జోనల్ హెడ్ ఎం.కరుణాకర్ రెడ్డి, క్లస్టర్ హెడ్ రాజేష్, బ్యాంకు మేనేజర్ భూక్యా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి



### జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య

హనుమకొండ, జనవరి 27 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన ఆర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి సమస్యల పరిష్కరించాలని కోరుతూ 127 దరఖాస్తులు కలెక్టర్ కు అందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, డిఆర్ఓ వైవి గణేష్ ,ఆర్డీవోలు రాథోడ్ రమేష్ , డాక్టర్ నారాయణ, డి ఆర్ డి ఓ మీనా శ్రీను సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.







### ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ , జనవరి 27, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని ప్రజలనుంచి ఫిర్యాదులనుస్వీకరించి సత్వరమే పరిష్కరించాలనిసంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో మొత్తందరఖాస్తులు 156రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు. ఎక్కువగా భూ సంబంధిత సమస్యలపై 48 దరఖాస్తులు,డిఆర్డిఓ 15, జిడబ్ల్యూ ఎంసి 13, జడ్పీ సీఈవో 14 దరఖాస్తులు వచ్చాయని, మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన సమస్యల పై దరఖాస్తులు వచ్చి నట్లు పేర్కొన్నారు. ఎక్కువగా కుటుంబ సమస్యల పైన వచ్చినదరఖాస్తులను జిల్లా సంక్షేమ శాఖ అధికారి మరియు సఖి అధికారికి ఎండార్స్ చేస్తూ వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. అవసరమైతే పోలీసు అధికారులకు సమాచారం ఇచ్చి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఆర్డిఓ కౌసల్యాదేవి సంబంధిత జిల్లా అధికారులు, తదితరులుపాల్గొన్నారు.



## ఆరోగ్య తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం

### సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



ఐనవోలు27జనవరి(మేజర్ న్యూస్ సూర్య): సంపూర్ణ ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.సోమవారం హనుమకొండలోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయంలో ఐనవోలు మండల పరిధిలోని కొండపర్తి గ్రామానికి తిరుపతయ్యకి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 4,00,000 నాలుగు లక్షల రూపాయల విలువ గల చెక్కును వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గంలో అనారోగ్యం బారిన పడి ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మందకృష్ణకు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల ఎమ్మార్పీఎస్ నేతల హర్షం



గణపురం జనవరి 27 మేజర్ న్యూస్ సూర్య: ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణకు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల ఎమ్మార్పీఎస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో బాణసంచా కాల్చి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు బొల్లి బాబు మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ కు ఎప్పుడో పద్మశ్రీ అవార్డు ఇవ్వాల్సి ఉందనిఆయన చేసిన ప్రజా ఉద్యమాలు ఆరోగ్యశ్రీ వికలాంగుల పింఛను రైతుల కోసం ధర్నాలు చేసిన గొప్ప ప్రజా నాయకుడని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ తిక్క సంపత్ సోన్నాయిల వెంకటేష్ కుక్క ముడి లింగయ్య కొంపెల్లి సాంబయ్య సామర్ల సంపత్ పెండ్యాల తిరుపతి గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## తాడిచెర్లలో 3 రోజుల ఉచిత యోగ ధ్యాన శిక్షణ

### ఆసక్తి కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలి



మల్హర్, జనవరి 27 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల లో తేదీ 28,29, 30 న శ్రీరామచంద్ర మిషన్, హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ఆధ్వర్యంలో ధ్యానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు రోజుల ఉచిత యోగ. ధ్యాన శిక్షణ కార్యక్రమాన్ని హనుమాన్ టెంపుల్ సమీపంలోని గుమ్మడి రవీందర్ గృహంలో ఉచితంగా ప్రతి రోజూ సాయంత్రం 6-00గంటల నుండి 7-30 ని వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇట్టి యోగ, ధ్యానం పై ఆసక్తి కలిగిన వారు ఈ క్రింది నెంబర్లలో 9492110030, 9603008279, 97702586899 లో సంప్రదించి అధిక సంఖ్యలో పాల్గొని ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

# మహిళా సంఘాలను బలోపేతం చేస్తాం



### మహిళలకు ఉపాధి కల్పించడానికి ప్రత్యేక కార్యాచరణ

### వంచనగిరిలో సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే రేవూరి

గీసుగొండ జనవరి 27 మేజర్ న్యూస్ (సూర్య): మహిళా సంఘాలకు ఉపాధి కల్పించి వారిని బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.సోమవారం గీసుగొండ మండలంలోని వంచనగిరి గ్రామంలో సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి స్థల పరిశీలన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రభుత్వ భూములను గుర్తించి వాటిలో సోలార్ సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.సోలార్ విద్యుత్ ప్లాంట్ ల ఏర్పాటులో స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఇందుకోసం ఆర్థిక చేయూతను అందిస్తుందని అన్నారు.మహిళా సంఘాల గ్రూపులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలనే గొప్ప ఆలోచనతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు.సంగెంలో మినీ ఇండస్ట్రియల్




పార్క్ లో ఏర్పాటు చేసి తద్వారా మహిళా గ్రూప్ సభ్యులకు ట్రైనింగ్ ఇప్పించి, మార్కెటింగ్ నైపుణ్యాలు నేర్పించి,వారు తయారు చేసిన ఉత్పత్తులను స్థానికంగా రాష్ట్రవ్యాప్తంగా విక్రయించుటకు తగుప్రణాళికలు చేస్తామన్నారు.కార్యక్రమంలో అధికార ప్రతినిధి కొమురా రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్,మాజీ ఎంపీపీ సౌజన్య,తహసిల్దార్ ఎండి.రియాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలి

### భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 27 మేజర్ న్యూస్: ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన 14 మంది బాధితులతో ఎస్పి మాట్లాడి, ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ బాధితుల సమస్యల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు తీసుకోవాలని సంబధిత పోలీసు అధికారులను ఆదేశించారు. అలాగే చట్టవ్యతిరేకమైన చర్యలు చేస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠినంగా



వ్యవహరించాలని, బాధితుల ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరచాలని ఎస్పి కిరణ్ ఖరే పేర్కొన్నారు.

# అన్ని రంగాలల్లో మాదిగ,మాదిగ ఉపకులాలకు తీరని అన్యాయం

### ఎమ్మార్పీఎస్ లక్ష డప్పులు, వేయి గొంతుల సభకు మాస్ మద్దతు

### మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్

ఐనవోలు ,27జనవరి(మేజర్ న్యూస్ సూర్య); మాదిగ, మాదిగ ఉప కులాలు అన్ని రంగాలలో తీరని అన్యాయానికి గురవుతున్నారని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్ అన్నారు.సోమవారం వరంగల్ నగరంలోని హంటర్ రోడ్డు ప్రాంతంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములుతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ నగరంలో జరగనున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో తలపెట్టిన లక్ష డప్పులు, వేయి గొంతులు భారీ సభకు మాదిగల ఐక్య సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతూ సభ విజయవంతం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అవార్డులలో



మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల సంఘం తరపున హర్షం వ్యక్తం చేశారు.కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం,సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఏబీసీడీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇమ్మడి పవిత్రన్, నాయకులు ధర్మారపు శ్రీనివాస్, పాల్గొన్నారు.

# నాగయ్య కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క







ప్రభుత్వంపై బురదజల్లే రాజకీయాలు మానుకోవాలి

సంక్షేమ పథకాలను అడ్డుకునే ఆలోచనలకు స్వస్తి పలకండి

గ్రామసభల ద్వారా ప్రజలు ఆనందంగా ఉన్నారు

పని కట్టుకుని బిఆర్ఎస్ నాయకులు తప్పుగా చిత్రీకరిస్తున్నారు

బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు విని ప్రాణాల మీదకి తెచ్చుకోకండి

గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క

కన్నాయిగూడెం, జనవరి 27(మేజర్ న్యూస్ సూర్య ): ప్రజాపాలన గ్రామసభలో లబ్ధిదారుల లిస్టులో పేరు లేదని పురుగుల మందు త్రాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్న కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామపంచాయతీ కొత్తూరు చెందిన కుమ్మరి నాగయ్యను ఆదివారం రోజున మంత్రి సీతక్క పరామర్శించడం జరిగింది. నాగయ్య ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని, మెరుగైన వైద్య చికిత్స అందించాలని వైద్యులకు పలు సూచనలు చేసారు.అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ కొంతమంది బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై బురద రాజకీయ చేయడం మానుకోవాలని అన్నారు. గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఏనాడు కూడా గ్రామసభలు ఏర్పాటు చేసిన దాఖలాలు లేవని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభల్లో జనాల నుంచి మంచి స్పందన వస్తుంటే అది ఓర్వలేని కొందరు బిఆర్ఎస్ నాయకులు గ్రామసభలను ఎలాగైనా తప్పుగా చిత్రీకరణ చేయాలనీ చూస్తున్నారని అలాంటి వారి మాటలు విని ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పాల్గొన్నారు



## కాళేశ్వర దేవస్థానం నూతన ఈవోగా బాధ్యతలు స్వీకరించిన మహేష్

మహాదేవపూర్ జనవరి 27 మేజర్ న్యూస్ సూర్య: కాళేశ్వర దేవస్థానం నూతన ఈవోగా బాధ్యతలు స్వీకరించిన ఎస్. మహేష్.కాళేశ్వర దేవస్థానం గర్భగుడిలో ఈనెల 20న గర్భగుడి తలుపులు మూసివేసి ప్రైవేటు పాటలు చిత్రీకరించిన కథనాలు మీడియాలో కథనాలు ప్రచురించడంతో రాష్ట్రవ్యాప్తంగా ఈ వార్త చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనపై స్పందించిన రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారులు విచారణ చేపట్టి ఇంచార్జ్ ఈవో గా పని చేస్తున్న మారుతి ను బాధ్యతల నుండి తొలగిస్తూ దేవదాయ శాఖ అడిషనల్ కమిషనర్ జ్యోతి ఉత్తర్వులు జారీ చేశారు. కొడవటాంచలో ఈవోగా విధులు నిర్వహిస్తున్న మహేష్ ను కాళేశ్వర దేవస్థానం నూతన ఈవోగా పూర్తి బాధ్యతలు అప్పగించారు. సోమవారం ఎస్ .మహేష్ రెగ్యులర్ ఈవోగా పూర్తి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలుపూరు సిబ్బంది, అర్చకులు నూతన ఈవోకు శుభాకాంక్షలు తెలిపారు.



## జిల్లాలోని అన్ని పాఠశాలలను అధికారులు సందర్శించి పర్యవేక్షించాలి

వచ్చే ప్రజావాణి నుంచి నాలుగు సంక్షేమ పథకాల అర్జీలకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలి

గురుకులాల్లోని 60 వేల సీట్ల కోసం ఉమ్మడి ప్రవేశ పరీక్షకు దరఖాస్తులను మరింత పెంచాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, జనవరి 27 ,మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలోని అన్ని పాఠశాలలను సందర్శించి, పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రజావాణి అనంతరం జిల్లా, మండల స్థాయి అధికారులందరితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన నాలుగు సంక్షేమ పథకాలు (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) కొరకు చేపట్టిన క్షేత్రస్థాయి సర్వే పరిశీలన, డేటా ఆన్లైన్ నమోదు, గ్రామ,వార్డు సభల నిర్వహణలో సమర్థవంతంగా పనిచేసి, విజయవంతం చేసిన జిల్లా, మండల స్థాయి అధికారులందరికీ అభినందనలు తెలిపారు. అలాగే వచ్చే ప్రజావాణి నుంచి ఈ నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించి నాలుగు ప్రత్యేక కౌంటర్ లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అందులో భాగంగా రేషన్ కార్డుల ధ్రువీకరణ సమస్యల పరిష్కారం కొరకు జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల ధ్రువీకరణ ఫిర్యాదులకు గృహ నిర్మాణ శాఖ నుంచి ప్రత్యేక కౌంటర్ ను నిర్వహించాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో జాబ్ కార్డు సమస్యల అర్జీల కోసం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేయాలని, అలాగే వివిధ విభాగాల పింఛన్ సమస్యలపై ప్రత్యేక రిజిస్టర్ ను నిర్వహించాలని, రైతు భరోసా, రైతు రుణమాఫీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక జిల్లా వ్యవసాయ శాఖ నుంచి ప్రత్యేక కౌంటర్ ను నిర్వహించాలని తెలిపారు. ఈ నాలుగు సంక్షేమ పథకాల ప్రజావాణి ప్రత్యేక కౌంటర్ లకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని, వాటిలో నిర్వహించే రిజిస్టర్ లలో పేరు, ఫోన్ నంబర్, చిరునామా, తదితర ప్రతి వివరాలను నిశితంగా నమోదు చేయాలని సూచించారు. మండల స్థాయిలోని ఎంపిడిఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో కూడా ఈ ప్రత్యేక కౌంటర్ ల ఏర్పాటుకు కృషి చేయాలని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా గురుకులాల్లో 5వ తరగతి నుంచి 9వ తరగతి ప్రవేశాలకు గాను 60 వేల సీట్లకు ఫిబ్రవరి 23న ఉమ్మడి ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రవేశాలకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు గాను చివరి తేది ఫిబ్రవరి 1 అని, అందుకు తగ్గట్లుగా ప్రతి గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శులచే పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని, విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, విద్యార్థుల నుంచి మరిన్ని ఎక్కువ దరఖాస్తులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని మండల కార్యాలయాల్లో పోస్టర్ లను నోటీసు బోర్డులో ప్రచురించాలని, అలాగే మీ – సేవా కేంద్రాల ద్వారా కులం, ఆదాయం, జనన ధ్రువపత్రాల కోసం విద్యార్థులు చేసుకున్న దరఖాస్తులను వెంటనే ఇవ్వాలని తహసీల్దార్ లు, ఆర్డీవోలను ఆదేశించారు. జిల్లాలోని పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాలను మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్ లు సందర్శించి, పర్యవేక్షించాలని, ఆహార నాణ్యత ప్రమాణాలు, పాఠశాలల మౌలిక సదుపాయాలు, పారిశుధ్య నిర్వహణ, పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తోన్న ప్రత్యేక తరగతులు, వారి ఆచరణాత్మక, వ్యవహారిక విద్య, తదితర అంశాలను తనిఖీ చేయాలని వెల్లడించారు. ప్రజావాణిలో జనగామ, ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, జనగామ, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, డిడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డిఎఓ రామారావు నాయక్, సీపీఓ పాపయ్య, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



**ప్రజావాణికి 38 దరఖాస్తులు**

**నాలుగు పథకాల విజయవంతంగా అమలకు అధికారుల కృషి ప్రశంసనీయం**

**ప్రజల సహకారం పై హర్షం వ్యక్తం**

**మేడారం మినీ జాతరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు, సూర్యప్రతినిధి జనవరి 27 (మేజర్ న్యూస్): పెండింగ్ లో ఉన్న ప్రజావాణి అర్జీలను వచ్చే వారంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 38 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అట్టి అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను అయన ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో 38 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 08 గృహ నిర్మాణ శాఖకు 07, పెన్షన్ 01, ఉపాధి కల్పనకు 02 ఇతర శాఖలకు సంబంధించినవి 20 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ప్రతిష్టాత్మక నాలుగు పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు జారీ ప్రక్రియ విజయవంతంగా అమలు చేయడంలో భాగస్వాములైన గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న ప్రభుత్వ యంత్రాంగం సేవలను అభినందనియమన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పథకాలకు లబ్ధిదారుల ఎంపికకై ఈ నెల 16 నుండి 20వ తేదీ వరకు క్షేత్రస్థాయి విచారణ, 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహణలో ప్రజల సహకారం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో ప్రభుత్వ ఆశయం మేరకు ప్రతి ఒక్కరి ఉద్యోగి కృషి ప్రశంసనీయమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన పేదలకు అందించడంలో స్ఫూర్తితో పనిచేయాలని ఆయన సూచించారు. సంక్షేమ కార్యక్రమాలకు లబ్దిదారుల ఎంపిక నిరంతరం ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందచేయుటలో ఒక టీముగా ప్రతి ఒక్కరు ఐకమత్యంతో వ్యవహరించాలని పేర్కొన్నారు. ఉద్యోగి సేవాకాలంలో పేదలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించడంలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ప్రజల మన్ననలు పొందాలని, అదే ప్రతి ఉద్యోగికి ఆశీర్వాదమని తెలిపారు. ఫిబ్రవరి 12 నుండి 15 వరకు జరిగే మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ చిన్న జాతరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేసి జాతర విజయవంతం చేయడానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.








## ప్రజావాణి సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలి

**కలెక్టర్ రాహుల్ శర్మ**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 27 మేజర్ న్యూస్: ప్రజావాణిలో వచ్చే ప్రజల దరఖాస్తులకు తక్షణమే స్పందించి పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను వ్యక్తిగతంగా తెలుసుకుని, వారి నుండి తీసుకున్న 89 దరఖాస్తుల సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ, వారి సమస్యలను పరిశీలించి, పరిష్కార మార్గాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన అన్ని దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశామని, అట్టి ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కారం చూపేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదు

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ అర్బన్, జనవరి 27, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్₹ లతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్న వారి అర్జీలను పరిశీలించి, వెంటనే పరిష్కరించాలన్నారు.అదే విధంగా ఫిర్యాదులు పెండింగ్ లో లేకుండా సత్వరమే పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.పాలకుర్తి మండలం, దుబ్బతండా గ్రామానికి చెందిన బానోత్ బుజ్జి పాలకుర్తి రిజర్వాయర్ లో ముంపునకు గురైన తన పట్టా భూమి సర్వే నంబర్ 278లో 2 గుంటల భూమికి సంబంధించిన నష్ట పరిహార డబ్బులు ఇప్పించాలని దరఖాస్తు చేశారు.జనగామ మండలం ఎర్రగొల్లపహాడ్ గ్రామానికి చెందిన సబ్బని పాండు తన 11 గుంటల భూమి పట్టా మార్పిడి కొరకు వినతిపత్రం అందజేశారు. లింగాల ఘనపురం మండలం, జీడికల్ గ్రామానికి చెందిన కెంగర్ల అజయ్ సెప్టెంబర్ 23 లో ఎంసీహెచ్ లో ల్యాబ్ అటెండెంట్ గా దరఖాస్తు చేశారు. ప్రొవిజనల్ మెరిట్ జాబితాలో మూడవ వ్యక్తిగా ఎంపికయ్యారు. కానీ తుది జాబితాలో పేరు రాలేదు. ఈ విషయమై న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జాఫర్గఢ్ మండలం, తీగారం గ్రామానికి చెందిన మండల గట్టుమల్లు, కొనుగోలు చేసిన తన భూమి సర్వే నంబర్ 361లోని 1–33 గుంటల భూమి సర్వే నంబర్ 362లోని 0–20 గుంటల భూమిలో సాగు చేసుకుంటున్న భూమిని అక్రమంగా పట్టా చేసుకున్న వారి పేర్లను తొలగించి, తమ పేరు మీదకు పట్టా ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని దరఖాస్తు అందజేశారు.రఘునాథపల్లి మండలం, కన్నాయిపల్లి గ్రామానికి చెందిన పి. సోమిరెడ్డి, కరెంట్ బిల్లు సబ్సిడీ జీరో రావడం లేదు అంటూ అర్జీ ద్వారా కోరారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భాగంగా మొత్తం 42 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్₹ తెలిపారు. అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన అర్జీల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించి, పలు సూచనలు చేశారు.₹ ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఎటువంటి అలసత్వం తగదని, పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం తప్పనిసరిగా నిర్వహించాలని, అందుకు తగ్గట్లుగా ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. ప్రజావాణిలో జనగామ, ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, జనగామ, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, డిడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డిఎఓ రామారావు నాయక్, సీపీఓ పాపయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



పర్వతగిరి (జనవరి 27)సూర్య న్యూస్ : పర్వతగిరి మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం యందు నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలను ప్రతి నిరుపేద కుటుంబానికి చేరేంతవరకు ప్రతి ఒక్క కార్యకర్త నిద్రపోకుండా శ్రమించి ఆదుకోవాలని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డు డబల్ బెడ్ రూమ్ లక్ష రూపాయల రుణమాఫీ కానీ ఇస్తున్న వస్తున్నాయి ఇదిగో వచ్చే అదిగో వచ్చే అంటూ 10 సంవత్సరాల పాటు కాలం గడిపారన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం లాగా ప్రతిపూటకు ఒక మాట గడియాకో మాట చెప్పే ప్రభుత్వం మాది కాదు అన్నారు. కానీ ఇప్పుడు పాలించేది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం ఇది ప్రజలను ఆదుకునే కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. నిన్నటి రోజు జమాల్ పురం లో ప్రారంభించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డ్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు పథకాలను ఆ గ్రామం వరకే పరిమితమైతే అని కొంతమంది టిఆర్ఎస్ నాయకులు అంటున్నారు. కానీ ప్రతి కుటుంబానికి ప్రతి ఊరుకో ప్రతి నిరుపేదకు అందేంతవరకు సీఎం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిద్రపోదన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శ్రమించి ప్రతి నిరుపేద కుటుంబానికి పథకాలు అందే విధంగా పనిచేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టి సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, మాజీ ఎంపీటీసీ సరోజన లక్ష్మీ నాయక్, సీనియర్ నాయకులు దండేపల్లి సైదులు, దొరికి కొమురయ్య, యూత్ నాయకులు నరెడ్ల సంతోష్, కొమ్ము రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అక్కలు అనిల్, గడ్డం శ్రీనివాస్, యాకోబు నాయక్, మంగ్యా నాయక్, విజయేందర్ తదితర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బీసీ ఉద్యమ నేత ఆర్ కృష్ణయ్యకి పద్మశ్రీ అవార్డు ఇవ్వాలి

### జాతీయ బీసీ సంఘం జిల్లా ఇంచార్జీ విజయగిరి సమ్మయ్య



మల్హార్, జనవరి 27 మేజర్ న్యూస్ సూర్య : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న బలహీన వర్గాల ఉద్యమ నేత ఆర్ కృష్ణయ్యకు పద్మశ్రీ అవార్డు ఇవ్వాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిసి సంక్షేమ సంఘం జిల్లా ఇంచార్జీ విజయగిరి సమ్మయ్య నాయి సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ..తెలంగాణ బీసీ ఉద్యమ ముద్దుబిడ్డ జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గత 45 సంవత్సరాల నుండి తన జీవితం మొత్తం బీసీ బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాడుతున్న ఉద్యమ నాయకులని, విద్యార్థులకు గురుకులాల్లో నెలకొన్న సమస్యలపై, ఫీజు రీయంబర్స్ మెంట్, బీసీల హక్కుల సాధన కై ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గరలో అనేక ధర్నా కార్యక్రమాలు చేశారని తెలిపారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా, రాజ్యసభ సభ్యులుగా బడుగుల గొంతై అసెంబ్లీలో తన వాణిని వినిపించారని తెలిపారు. బిసి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ రద్దు చేయాలని బీసీలకు అట్రాసిటీ చట్టం అమలు చేయాలని అంతిమంగా బలహీన వర్గాలకు బీసీలకు రాజ్యాధికారం రావాలని త్వరలో ఢిల్లీలో ధర్నా కార్యక్రమం చేపడుతున్నారని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే ఆర్ కృష్ణయ్య కు పద్మశ్రీ అవార్డు ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న పంచాయతీ కార్యదర్శి



### మంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రం

గోవిందరావుపేట, జనవరి 27 (మేజర్ న్యూస్ సూర్య) : మండలంలోని బుస్సాపూర్ పంచాయతీ కార్యదర్శి పోలేపాక అశోక్ ఉత్తమ సేవా అవార్డు లభించింది. గణతంత్ర దినోత్సవంలో భాగంగా రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్కతో పాటు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఎస్పీ శబరిష్ చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అశోక్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. గత ఐదు సంవత్సరాలుగా బుస్సాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తూ, గ్రామ అభివృద్ధిలో తన వంతు ముద్రను అశోక్ నమోదు చేశారు. ప్రజల్లో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేశాడని స్థానికులు తెలిపారు. కాగా ప్రస్తుతం అశోక్ మచ్చాపూర్ కార్యదర్శిగా పనిచేస్తున్న బుస్సాపూర్ ఇన్చార్జి కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ప్రధాన కార్యదర్శిగా సందీప్



జఫర్ గడ్, జనవరి 27 మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ పార్టీ జఫర్ గడ్ మండల యూత్ ప్రధాన కార్యదర్శిగా చవనబోయిన సందీప్ ను మాది ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు నియమించినట్లు మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు తాటికాయల రాజేందర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి చవనబోయిన సందీప్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు. అలాగే తనపై నమ్మకంతో నియమించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరికి, సహకరించి వరంగల్ ఎంపీ కడియం కావ్య, యూత్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి కి, జిల్లా అధ్యక్షులు బోనాసి క్రాంతి కుమార్ , నియోజకవర్గ అధ్యక్షులు ఇల్లందుల విజయ్ , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తాటికాయల రాజేందర్, స్టేషన్ ఘనపూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నెబోయిన బిక్షపతి, గారికి జిల్లా నాయకులు బానోతు రాజేష్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, మాజీ సర్పంచ్ కుల్ల మోహన్ రావు, బజ్జూరి మణికాంత్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# పద్మశ్రీ రావడం మాదిగ జాతికి గర్వకారణం: చిరంజీవి మాదిగ

కాటారం, జనవరి 27, మేజర్ సూర్య న్యూస్: అత్యున్నత పురస్కరమైన పద్మశ్రీ అవార్డు ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ కి రావడం యావత్తు మాదిగ జాతికే గర్వకారణమని కాటారం ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ అన్నారు. సోమవారం కాటారం మండలకేంద్రం లో మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు దక్కడం పట్ల హర్షం వ్యక్తంచేస్తూ ఎమ్మార్పిఎస్ శ్రేణులు,మాదిగ సోదరులు సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్ వద్ద బాణాసంచా కాల్చి స్వీట్లు తినిపించుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ కులం పేరు చెబితేనే సిగ్గుగా భావించే పరిస్థితి నుండీ నేను మాదిగను అని గర్వంగా చెప్పుకునేలా చేసిన ఘనత మంద కృష్ణ మాదిగ దేనని కొనియాడారు. కేవలం ఎమ్మార్పిఎస్ ఉద్యమాలే మాత్రమే కాకుండా ఆరోగ్య శ్రీ, ఫించన్లు పథకాల అమలుకై పోరు బాట సాగించాడని గుర్తుచేశారు. తెలంగాణలో ఏబీసీడీ వర్గీకరణ అమలు చేయడమే ధ్యేయంగా ఫిబ్రవరి 7 వ తేదీనా నిర్వహించే వేయి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికై మండలంలోని మాదిగ జాతి ప్రజానీకం తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ వర్కింగ్ గద్దల మహేష్,ఉపాధ్యక్షుడు చీపెల్లి చిన్ని,కడారి విక్రం, రామిళ్ల కిరణ్,కోటపర్తి శ్రీనివాస్,కొండయ్య, రాజేంద్ర ప్రసాద్, రామిళ్ల రాజు,సునీల్, సమ్మయ్య, స్వామి, బొడ్డు పోశయ్య,పొట్ట రమేష్,బాపు తదితరులు పాల్గొన్నారు.



## రైస్ మిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరణ



ములుగు, సూర్యప్రతినిధి జనవరి 27 (మేజర్ న్యూస్ సూర్య): జిల్లా కేంద్రంలో సోమవారం రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరణ జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న రైస్ మిల్ అసోసియేషన్ సభ్యులు ఈ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి జిల్లా గౌరవ అధ్యక్షులు పల్లెపాటి సమ్మిరెడ్డి, కార్యదర్శి సహోదరు రెడ్డి, కోశాధికారి ఎలగందుల మోహన్, జిల్లా మాజీ అధ్యక్షులు కాట్రగడ్డ సతీష్ కుమార్, జిల్లాలోని రైస్ మిల్ అసోసియేషన్ సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ములుగు మండలం బండారుపల్లి గ్రామంలో క్రైస్తవ మత ప్రచారం

## మత ప్రచారాన్ని అడ్డుకున్న బిజెపి జిల్లా నాయకులు



ములుగు రూరల్, జనవరి 27 ( మేజర్ న్యూస్ సూర్య): క్రైస్తవ మత ప్రచారకులు ములుగు మండలం బండారుపల్లి గ్రామంలోని గ్రామస్థులకు కరపత్రాలు, క్యాలెండర్లు పంచుతూ క్రైస్తవ మత ప్రచారాన్ని సోమవారం చేపట్టారు. క్రైస్తవ మత ప్రచారకులను అడ్డుకున్న గ్రామయువత బీజేపీ జిల్లా కార్యాలయానికి సమాచారం అందజేయగా బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం, ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, ములుగు మండల అధ్యక్షులు రాయించు నాగరాజులు అక్కడకు చేరుకొని మత ప్రచారాన్ని అడ్డుకొని భారత రాజ్యాంగం ప్రకారం మత ప్రచారాలు చేయకూడదని, అది రాజ్యాంగ విరుద్ధమని వారికి తెలుపగా వారు బీజేపీ నాయకులతో వాగ్వివాదానికి దిగారు. అదే గ్రామానికి చెందిన ఇద్దరు క్రైస్తవ మతప్రచారకులతో గ్రామంలో ఇంటింటికి ప్రచారం చేస్తుండగా కరపత్రాలు, క్యాలెండర్లను చింపి బండారుపల్లి ఊరు మధ్యలో రోడ్డుపై కాల్చివేశారు. బిజెపి జిల్లా నాయకులు సిరికొండ బలరాం ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరు కూడా అన్య మతప్రచారాలను నమ్మకూడదని, మన దేశం హిందూ దేశమని, ప్రపంచంలో ముస్లిం దేశాలు 50 పైగా ఉన్నాయని , క్రిస్టియన్ దేశాలు 90% ఉన్నాయని ఒక్క భారత దేశమే సనాతన ధర్మంతో కలిగి ఉన్నదన్నారు. అలాంటి హిందూ దేశంలోని ప్రజలను విచ్ఛిన్నం చేయడంకోసం అన్యమతస్థులు పనికట్టుకొని ప్రచారాలు చేస్తున్నారన్నారు. అన్యమతాలు డబ్బు ఆశ చూపుతో బడుగు బలహీన వర్గాలను, అనారోగ్యంతో ఉన్నవారిని గుర్తించి వారిని క్రైస్తవంలోకి మారే విధంగా బోధనలు చేస్తారని హిందులు వారిని నమ్మి మోసపోకూడదని సూచించారు. ఇకముందుకూడా అన్యమత ప్రచారాలు చేస్తే వారిని యువత అడ్డుకోవలని మన ధర్మాన్ని, మన దేశాన్ని కాపాడుకోవాలని ఆయన కోరారు. అన్యమత ప్రచారం చేసే వారిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని, పోలీసులను బలరాం కోరారు. ఈ కార్యక్రమంలో బండారుపల్లి గ్రామస్తులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.





## బాధిత కుటుంబానికి మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి ఆర్థిక సాయం



స్టేషన్ ఘనపూర్, జనవరి27,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామంలోఆకోజ్ యాదగిరి అనారోగ్య కారణాలతో మృతి చెందారు.ఈ మేరకు సోమవారం మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులనుపరామర్శించి రూ.5000 లు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈవిధంగా గ్రామంలో ఎవరు మృతి చెందిన పార్టీలకతీ తంగా బాధిత కుటుంబాలకు 5000 లు అందజేస్తూ గ్రామంలో నెలకొల్పే దేవతల విగ్రహాలకు ఆర్థిక సాయం అందిస్తూ మేమున్నామంటూ గ్రామ ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ మానవత్వం చాటుతున్న చల్లా దంపతుల నిస్వార్థ సేవల పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పుట్టిన గ్రామానికి సేవచేయడంలో తమకెంతో సంతృప్తి నిస్తుందని మాజీ సర్పంచ్ చల్లా ఉమాదేవి ,మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో, మాజీ ఉపసర్పంచ్ మారపాక రాములు, కారింగుల సత్యనారాయణ రెడ్డి, శంకపల్లి ధర్మయ్య,అక్కినపల్లి ప్రశాంత్, శ్రీరామోజీ ఆంజనేయులు, అక్కినపల్లి మల్లయ్య, అక్కెనపల్లి రాజ, బలిజ రాజు, పాలకుర్తి నాగరాజు,పులి రవి,దామెర శ్రీను, బొల్లం నాగరాజు,మేకల అనిల్, కాసర్ల తిరుమలేష్, బూస రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## సివిల్ సప్లై గోదాం ఇన్చార్జికి హమాలి కార్మికుల సన్మానం



చిట్యాల, జనవరి27 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని పౌర సరఫరాల శాఖలో ఉద్యోగం చేస్తున్న సివిల్ సప్లై గోదాం ఇన్చార్జ్ గంగాధరి రాజు ను సోమవారం హమాలీ కార్మికులు సన్మానం చేశారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే సమక్షంలో భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్య నారాయణ రావు చేతుల మీదుగా ప్రశంస పత్రం పొందిన సందర్భంగా చిట్యాల సివిల్ సప్లై గోదాం హమాలీలు గంగాధరి రాజును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హమాలి సంఘం అధ్యక్షుడు సరిగొమ్ముల సురేష్, హమాలి కార్మికులు కట్కూరి కుమార్, శీలపాక నాగరాజు, కట్కూరి శ్రీనివాస్, దాసరపు సృజన్ కుమార్, మొలుగురి ఐలయ్య, బండారి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకుల నిర్లక్ష్యానికి గురైన తిడుగు గ్రామ రహదారి పనులు వెంటనే చేపట్టాలి

### ఎం .పి .పి .యస్ రాష్ట్ర అధ్యక్షులు జట్టి రవికుమార్

జఫర్ గడ్, జనవరి 27 మేజర్ న్యూస్ సూర్య: ఒకప్పుడు వరంగల్ పట్టణం నుండి జఫర్ గడ్ మండలం తో పాటు పాలకుర్తి తొర్రూర్ ప్రధాన రహదారిగా ఉన్న తిడుగు గ్రామ రహదారి నేడు పాలకుల నిర్లక్ష్యానికి గురై అభివృద్ధికి ఆమన దూరంలో ఉందని వెంటనే రహదారి నిర్మాణ పనులు ప్రారంభించాలని మహాజన ప్రజా పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జెట్టి రవికుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వరంగల్ పట్టణానికి ప్రధాన రహదారిగా ఉన్నటువంటి తిడుగు గ్రామ రహదారి నేడు నిరుపయోగంగా అభివృద్ధికి ఆమడదూరంలో ఉంది. కేవలం పాలకుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యంగా వరంగల్ నగరానికి 28 కిలోమీటర్ల దూరంలో ఉండి రవాణా సౌకర్యం కరువైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల, పాలకుల దృష్టిలో ఈ గ్రామం ఉందో లేదో కూడా తెలియని పరిస్థితి ఎన్నికలప్పుడు మాత్రమే పాలకులకు కనిపించే గ్రామం కనీస వసతులు లేక రవాణా మార్గము కరువై ప్రజా ప్రభుత్వంలో ఫ్రీ బస్సు సౌకర్యం ఉపయోగించలేని ఏకైక గ్రామం రాష్ట్రంలో ఉందనడానికి నిదర్శనంగా మిగిలింది అన్నారు.ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే గర్నేపల్లి గ్రామం నుండి సాగరం క్రాస్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపడతామన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాటలు నీటి మూటలయ్యాయి ఇప్పటికైనా తక్షణమే స్థానిక ఎమ్మెల్యే స్పందించి తిడుగు గ్రామ ప్రజల చిరకాల కోరిక తీర్చాలని లేని పక్షంలో ప్రజాపోరాల ద్వారా ఉద్యమం చేపడతామని అన్నారు.

## విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు అందుకున్న బూర్ల కళ్యాణ్



స్టేషన్ ఘనపూర్,జనవరి27,మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ ప్రతి ఏటా ప్రత్యేకమైన ఆవిష్కరణల కోసం కృషి చేసే యువ ప్రతిభాశాలులను గుర్తిస్తూ 'విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు' అందజేస్తుంది. ఈ ఏడాది జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం చాగల్లు గ్రామానికి చెందిన బూర్ల కళ్యాణ్ ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు సొంతం చేసుకున్నారు.కాలేజ్ కనెక్ట్ పేరుతో రూపొందించిన డిజిటల్ ప్లాట్ఫాం విద్యార్థులకు విద్యకు సంబంధించిన అన్ని అవసరాలను తీర్చేలా ప్రత్యేకంగా రూపొందించబడింది. ఈ ప్లాట్ఫాంలో పుస్తకాలు కొనుగోలు చేయడం, విక్రయించడం, మెంటర్ల సహాయం పొందడం, స్టడీ గ్రూప్స్లో జట్టు అభ్యాసం చేయడం వంటి అనేక ఫీచర్లు ఉన్నాయి. విద్యార్థులకు ఈ ప్లాట్ఫాం ఎంతో ఉపయోగకరంగా మారుతుందని గుర్తించి తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ఈ అవార్డును ప్రదానం చేసింది.ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ ఈ అవార్డుతో మరింత ఉత్సాహం పొందిన తాను తమ కాలేజ్ కనెక్ట్ ప్లాట్ఫాంను మరింత అభివృద్ధి చేసి ఇంకా ఎక్కువ మందికి ఉపయోగపడేలా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాన్నారు. విద్యార్థులకు సాంకేతికతను చేరువ చేసి, వారి చదువు ప్రయాణాన్ని సులభతరం చేయడమే తన లక్ష్యమని తెలిపారు.

# జిల్లాలోని అన్ని పాఠశాలలను అధికారులు సందర్శించి, పర్యవేక్షించాలి




**వచ్చే ప్రజావాణి నుంచి నాలుగు సంక్షేమ పథకాల అర్జీలకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలి**

**గురుకులాల్లోని 60 వేల సీట్ల కోసం ఉమ్మడి ప్రవేశ పరీక్షకు దరఖాస్తులను మరింత పెంచాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ అర్బన్, జనవరి 27 ,మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలోని అన్ని పాఠశాలలను సందర్శించి, పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రజావాణి అనంతరం జిల్లా, మండల స్థాయి అధికారులందరితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ॼ మాట్లాడుతూ ముందుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన నాలుగు సంక్షేమ పథకాలు (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) కొరకు చేపట్టిన క్షేత్రస్థాయి సర్వే పరిశీలన, డేటా ఆన్లైన్ నమోదు, గ్రామ,వార్డు సభల నిర్వహణలో సమర్థవంతంగా పనిచేసి, విజయవంతం చేసిన జిల్లా, మండల



స్థాయి అధికారులందరికీ అభినందనలు తెలిపారు. అలాగే వచ్చే ప్రజావాణి నుంచి ఈ నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించి నాలుగు ప్రత్యేక కౌంటర్ లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అందులో భాగంగా రేషన్ కార్డుల ధ్రువీకరణ సమస్యల పరిష్కారం కొరకు జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల ధ్రువీకరణ ఫిర్యాదులకు గృహ నిర్మాణ శాఖ నుంచి ప్రత్యేక కౌంటర్ ను నిర్వహించాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో జాబ్ కార్డు సమస్యల అర్జీల కోసం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేయాలని, అలాగే వివిధ విభాగాల పింఛన్ సమస్యలపై ప్రత్యేక రిజిస్టర్ ను నిర్వహించాలని, రైతు భరోసా, రైతు రుణమాఫీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక జిల్లా వ్యవసాయ శాఖ నుంచి ప్రత్యేక కౌంటర్ ను నిర్వహించాలని తెలిపారు. ఈ నాలుగు సంక్షేమ పథకాల ప్రజావాణి ప్రత్యేక కౌంటర్ లకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని, వాటిలో నిర్వహించే రిజిస్టర్ లలో పేరు, ఫోన్ నంబర్, చిరునామా, తదితర ప్రతి వివరాలను నిశితంగా నమోదు చేయాలని సూచించారు. మండల స్థాయిలోని ఎంపిడిఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో కూడా ఈ ప్రత్యేక కౌంటర్ ల ఏర్పాటుకు కృషి చేయాలని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా గురుకులాల్లో 5వ తరగతి నుంచి 9వ తరగతి ప్రవేశాలకు గాను 60 వేల సీట్లకు ఫిబ్రవరి 23న ఉమ్మడి ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రవేశాలకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు గాను చివరి తేది ఫిబ్రవరి 1 అని, అందుకు తగ్గట్లుగా ప్రతి గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శులచే పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని, విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, విద్యార్థుల నుంచి మరిన్ని ఎక్కువ దరఖాస్తులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని మండల కార్యాలయాల్లో పోస్టర్ లను నోటీసు బోర్డులో ప్రచురించాలని, అలాగే మీ - సేవా కేంద్రాల ద్వారా కులం, ఆదాయం, జనన ధ్రువపత్రాల కోసం విద్యార్థులు చేసుకున్న దరఖాస్తులను వెంటనే ఇవ్వాలని తహసీల్దార్ లు, ఆర్డీవోలను ఆదేశించారు.జిల్లాలోని పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాలను మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్ లు సందర్శించి, పర్యవేక్షించాలని, ఆహార నాణ్యత ప్రమాణాలు, పాఠశాలల మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్య నిర్వహణ, పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తోన్న ప్రత్యేక తరగతులు, వారి ఆచరణాత్మక, వ్యవహారిక విద్య, తదితర అంశాలను తనిఖీ చేయాలని వెల్లడించారు.ప్రజావాణిలో జనగామ, ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, జనగామ, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, డిడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డిఎఓ రామారావు నాయక్, సీపీఓ పాపయ్య, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్లకు ఘన సన్మానం



పరకాల, జనవరి 27, మేజర్ న్యూస్ సూర్య: భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ల గడిచిన ఐదేండ్లు పారదర్శకంగా ప్రజలకు సేవలందించి పదవీకాలం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ కార్యాలయం లో ॼదేవునూరి రమ్యకృష్ణ మేఘనాథ్, రాజ్ పురోహిత్ జయంతి లాల్, కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణ చారి లను పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో కాచం గురు ప్రసాద్ , పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్, మాజీ అధ్యక్షులు మార్త బిక్షపతి, పరకాల రూరల్ అధ్యక్షులు కాసగని రాజ్ కుమార్ ,నదికూడ మండల అధ్యక్షులు ఎరకల దివాకర్, , మార్త రాజభద్రయ్య, దగ్గు విజేందర్ రావు,చందుపట్ల రాజేందర్ రెడ్డి, మేకల రాజవీరు, ఏర్రం రామన్న,గోగుల రాజీ రెడ్డి,ఆకుల రాంబాబు,కుక్కల విజయ్,వెలిశెట్టి శారద, ఆర్ పి సంగీత, పున్నం అశోక్, మిరుగొడ్డి నరేష్ బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవిన్స్ దరఖాస్తులను పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సూర్య ): ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మ చారి కలిసి సంబంధిత జిల్లా అధికారులతో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి అధికారులు తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని అన్నారు.ఈ సందర్భంగా వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులలోకేసముద్రం మండలం కల్వల గ్రామంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో త్రాగునీరు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని పాఠశాలకు బోర్ సాంక్షన్ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.కేసముద్రం మండలం తౌర్య తండా కు చెందిన వాంకుడొతు గణేష్ కారోబార్ గా గత మూడు సంవత్సరాలుగా తాత్కాలికంగా పనిచేయు చున్నానని గత ఎనిమిది





నెలలుగా వేతనం అందక కుటుంబం గడవడం ఇబ్బందిగా ఉందని పాత బకాయిలతో పాటుగా నెలవారీ వేతనాన్ని సమయానికి ఇప్పించేందుకు దరఖాస్తు చేసుకున్నారు.గార్ల మండలం సీతంపేట కు చెందిన గుమ్మడి రాజు తన అన్న గుమ్మడి మహేష్ స్థానిక మండల ఎం.పి.డి.ఓ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తూ ఈ మధ్య కాలంలో అకారణంగా మరణించాడని తన తల్లిదండ్రులు తనపై ఆధారపడినందిన అట్టి ఉద్యోగం తనకు ఇప్పించాలని కోరారు.ఈ విధంగా వివిధ సమస్యలపై మొత్తం 165 దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, బీసి వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహ స్వామి, సిపివో సుబ్బారావు, ఏ.డి సర్వే ల్యాండ్ అధికారి నరసింహా మూర్తి,డి.పి.ఓ హరిప్రసాద్,గ్రాండ్ వాటర్ అధికారి వేముల సురేష్, డి.ఎస్.ఓ ప్రేమ్ కుమార్, డి.ఎం సివిల్ సప్లై అధికారి కృష్ణ వేణి, ఎల్.డి.యం ఆర్.సత్యనారాయణ మూర్తి, అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజా రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

రాయపర్తి, జనవరి 27(మేజర్ న్యూస్ సూర్య):మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సోమవారం ఘనంగా కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీరాజేందర్ రెడ్డి తనయుడు రాజా రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు ఏర్పాటు చేసిన సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి రాజా రామ్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ ను కట్ చేశారు . ఈ వేడుకలలో రాజారాం మోహన్ రెడ్డి తల్లిదండ్రులు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఝాన్సీరాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. రామ్మోహన్ రెడ్డి జన్మదిన నీ పురస్కరించుకొని రాయపర్తి పోలీస్ సిబ్బందికి మండల కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం కోసం ఒక లక్ష రూపాయల చెక్కును పోలీసులకు అందించారు.అనంతరం ఆమె మాట్లాడుతు మండల కేంద్రంలో మహిళల రక్షణ కోసం అలాగే అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోకుండా ముఖ్యమైన కూడలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నామన్నారు.మా మీద అభిమానంతో రాజారాజా రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం సంతోషకరమన్నారు. వారికి తన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి మాట్లాడుతూ పోతిరెడ్డిపల్లి గ్రామంలో సోలార్ ప్యానెల్లు ఏర్పాటు చేసి మోడల్ గ్రామంగా తీర్చిదిద్దన్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక సంక్షేపం ఉన్న పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలానికి ఒక గ్రామాన్ని ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డు రైతు ఆత్మీయ భరోసా రైతు భరోసా కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పథకాల అమలు నిరంతర ప్రక్రియని ఆమె అన్నారు. అనంతరం మండలంలోని కొండాపురం గ్రామంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో శ్రీ చెన్నకేశవ స్వామి కి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలోతొర్రూర్ ఏ ఎం సి చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి,బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మండల యుత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, మాచర్ల ప్రభాకర్ రెంటాల గోవర్ధన్ రెడ్డి,ఈరెడ్డి నర్సింహ రెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, ఎండి ఉస్మాన్, ఉల్లెగుల యాదగిరి ఉల్లెంగుల నరసయ్య, మచ్చ నీలయ్య, మచ్చ రమేష్, గారే బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్సులు లేని రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలి



## ట్రేడింగ్, ప్రాసెసింగ్ లైసెన్సులు లేకుండానే సీఎంఆర్ ధాన్యం సేకరిస్తున్న రైస్ మిల్లులు

## లైసెన్సులు లేని మిలర్లపై చర్యలు తీసుకోవడంలో అధికారుల అలసత్వం

వర్ధన్నపేట,27జనవరి(మేజర్ న్యూస్ సూర్య): ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా కనీసం లైసెన్సులు లేని రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ పరిధిలోని వర్ధన్నపేట,రాయపర్తి,ఐనవోలు మండలాలలోని పలు గ్రామాలలో సుమారు 26 రైస్ మిల్లులు నడుస్తున్నాయి.ఈ 26 రైస్ మిల్లులకు ప్రభుత్వం ఎఫ్ఎసిఎస్,పిఎసిఎస్,ఐకెపి సెంటర్ల ద్వారా కొనుగోలు చేస్తున్న వరి ధాన్యాన్ని కేటాయిస్తున్నారు.ఈ 26 రైస్ మిల్లులలో మూడు రైస్ మిల్లులు మాత్రమే ట్రేడింగ్,ప్రాసెసింగ్ లైసెన్స్ కలిగి ఉండగా,మిగతా మిల్లులు లైసెన్సు లేకుండానే గత నాలుగు ఐదు సంవత్సరాల నుండి నడిపిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం లేదని రైతులు మండిపడుతున్నారు. ప్రాసెసింగ్ లైసెన్సులు లేని రైస్ మిల్లులకు సీఎంఆర్ వరి ధాన్యాన్ని కేటాయించకూడదని తెలంగాణ మార్కెటింగ్ డైరెక్టర్,తెలంగాణ సివిల్ సప్లయ్ కమిషనర్ కు లేఖ ఎల్ఆర్ నం:ఎజిఎం-ఎల్ఎస్-111/220/2025 తేదీ 15-05-2024 లో రాసినప్పటికీ కూడా ఆ నిబంధనలు పాటించకుండా సిఎంఆర్ వరి ధాన్యాన్ని కేటాయించడంతో రైస్ మిల్ యాజమాన్యాలు నిమ్మకు నీరెత్తకుండా వ్యవహరిస్తున్నాయని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమన్వయంతో మార్కెటింగ్ నిబంధనల ప్రకారం రైస్ మిల్ యాజమాన్యాలు ప్రాసెసింగ్ లైసెన్సులు తీసుకునే విధంగా చర్యలు తీసుకొని,ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

### మూడు రైస్ మిల్లులకు మాత్రమే లైసెన్సులు

### మార్కెట్ సెక్రెటరీ శ్రీనివాసరాజు

వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ పరిధిలోని మూడు మండలాల పరిధిలో 26 రైస్ మిల్లు ఉన్నప్పటికీ, మూడు రైస్ మిల్లులు మాత్రమే లైసెన్స్ కలిగి ఉన్నాయి.మిగిలిన 23 రైస్ మిల్లులకు లైసెన్సులు నాలుగైదు సంవత్సరాల నుండి లేవు.నేను వచ్చినప్పటి నుండి రెండుసార్లు తనకంటే ముందు సెక్రటరీ కూడా నోటీసులు ఇచ్చి ఉన్నట్లు తెలిపారు.అయినప్పటికీ ఏ రైస్ మిల్లు యాజమాన్యాలు కూడా స్పందించడం లేదన్నారు. మరో వారం రోజులు అనంతరం షోకాజ్ నోటీసులు కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు..

### నరుకుడు వెంకటయ్య

### వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్

తాను చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించి రెండు నెలలు అవుతున్నదన్నారు.ఏదైనా మార్కెటింగ్ శాఖ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.ఈ మద్యేనే మిల్లులను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి సందర్శించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారిస్తే చర్యలు వుంటాయని అన్నారు.

# మహిళలు ఆర్థికంగా వ్యాపారవేత్తలుగా ఎదగడమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల, జనవరి 27, మేజర్ న్యూస్ సూర్య: మహిళలు ఆర్థికంగా వ్యాపారవేత్తలుగా ఎదగడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో పరకాల నియోజకవర్గ పరిధిలోని డి ఆర్ డి ఏ, ఎస్.ఈ.ఆర్. బి అధికారులతో మహిళా డైరీల ఏర్పాటు గురించి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ





పరకాల నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో నాణ్యమైన పాల ఉత్పత్తులు అందించేందుకు,అదేవిధంగా మహిళలకు ఆర్థిక ఉపాధి గ్రామాలలోనే కల్పించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని తెలిపారు. త్వరలో ఏర్పాటు చేయబోయే సొసైటీల రిజిస్ట్రేషన్ కి అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.గ్రామాలలో ఉన్న మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించుట అలాగే వారిని వ్యాపారవేత్తలుగా తయారు చేయనున్నామని అన్నారు. కార్యక్రమంలో డి పి ఎం లు ,ఏపీఎం లు, సీసీలు, పాల్గొన్నారు.



## ఖమ్మం పిడిఎస్‌యు ఐక్యత సభను జయప్రదం చేయండి

### -పిడి ఎస్ యు జిల్లా అధ్యక్షులు గొడిశాల మనోజ్



తొర్రూర్ జనవరి27 (సూర్య) మేజర్ న్యూస్‌ఈనెల 28న ఖమ్మంలో జరిగే పిడి ఎస్ యు ఐక్యత సభను జయప్రదం చేయాలని పిడిఎస్‌యు మహబూబా బాద్ జిల్లా అధ్యక్షులు గొడిశాల మనోజ్ కోరారు.ఈ సందర్భంగా తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని సమతా ఐటిఐ కాలేజీలో సభ వాల్ పోస్టర్లు విడుదల చేశారు అనంతరం వారు మాట్లాడుతూ,ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా పురుడు పోసుకున్న పిడిఎస్యు అనేక విద్యార్థి ఉద్యమాలను నిర్మించడంలో తనదైన ముద్ర వేసుకుంది పీడిత విద్యార్థుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూ అణగారిన వర్గాల విద్యార్థులకు అందవలసిన విద్యా ఫలాలను అందించడంలో సఫలమైందని చెప్పుకోవచ్చు. 28వ తారీఖున ఖమ్మం లోని అంబేద్కర్ భవన్ లో ఒకటి కాబోతున్నాయి ఈ కలయికను మేధావులు,ప్రజాసంఘాల నాయకులు,ప్రగతిశీల విద్యార్థులు స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.కావున విద్యార్థులు ఐక్యత సభలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు సందీప్,వెంకటేష్,రాజు,పూర్ణ ప్రసాద్,సాయి,ఆకాష్,శివ, రాకేష్,వంశీ,చరణ్ తదితరులు పాల్గొన్నారు

## మరమత్తుల కారణంగా రైల్వే గేటు దగ్గర మూసివేత



డోర్నకల్ జనవరి 27: మేజర్ న్యూస్ (సూర్య) ఆర్‌ఓబీ పనులు, రైల్వే మరమత్తుల కారణంగా గార్ల-డోర్నకల్ రైల్వే గేటును నాలుగు రోజుల పాటు అనగా ఈరోజు సాయంత్రం నుంచి 31వ తేదీ వరకు మూసివేయనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.ప్రయాణీకులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా రాకపోకలు సాగించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన చల్లా



శాయంపేట, జనవరి 27, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన గోలి నారాయణ రెడ్డి మృతిచెందిన విషయం తెలుసుకుని సోమవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మృతుడు నారాయణరెడ్డి నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# లక్ష డప్పులు.. వేల గొంతులు ప్రదర్శనను విజయవంతం చేయాలి



అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ ఎల్తూరి ప్రేమ్ రాజ్

భీమదేవరపల్లి, జనవరి 27(మేజర్ న్యూస్ సూర్య):సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో లక్ష డప్పులు.. వేల గొంతులు పేరిట నిర్వహించనున్న భారీ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ ఎల్తూరి ప్రేమ్ రాజ్ పిలుపునిచ్చారు. దళిత సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటికి తిరిగి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత జాతి అభ్యున్నతి కోసం వర్గీకరణ పోరాటాన్ని ముందుకు తీసుకెళుతున్న మందకృష్ణ మాదిగ పోరాటాన్ని గుర్తించి పద్మశ్రీ రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వర్గీకరణతోనే మాదిగ ఉప కులాలకు న్యాయం జరుగుతుందని దీనికి మాల సోదరులు కూడా సహకరించాలని కోరారు. చలో హైదరాబాద్ కార్యక్రమానికి అయ్యే ఖర్చు ప్రతి ఇంటి నుంచి స్వచ్ఛందంగా భరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ మాజీ సర్పంచ్ మాదుగుల కొమురయ్య, అంబేద్కర్ సంఘం గ్రామ శాఖ గౌరవ అధ్యక్షులు మాదుగుల ఈశ్వరయ్య, నాయకులు మాదుగుల అశోక్, మాదుగుల గోపి, మాదుగుల తిరుపతి, కండె చిరంజీవి, ఒస్కుల సుమన్, శంకర్, మురళి, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి





### -అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సూర్య ):ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మ చారి కలిసి సంబంధిత జిల్లా అధికారులతో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి అధికారులు తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని అన్నారు.ఈ సందర్భంగా వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులలోకేసముద్రం మండలం కల్వల గ్రామంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో త్రాగునీరు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని పాఠశాలకు బోర్ సాంక్షన్ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.కేసముద్రం మండలం తౌర్య తండా కు చెందిన వాంకుడొతు గణేష్ కారోబార్ గా గత మూడు సంవత్సరాలుగా తాత్కాలికంగా పనిచేయు చున్నానని గత ఎనిమిది నెలలుగా వేతనం అందక కుటుంబం గడవడం ఇబ్బందిగా ఉందని పాత బకాయిలతో పాటుగా నెలవారీ వేతనాన్ని సమయానికి ఇప్పించేందుకు దరఖాస్తు చేసుకున్నారు.గార్ల మండలం సీతంపేట కు చెందిన గుమ్మడి రాజు తన అన్న గుమ్మడి మహేష్ స్థానిక మండల ఎం.పి.డి.ఓ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తూ ఈ మధ్య కాలంలో అకారణంగా మరణించాడని తన తల్లిదండ్రులు తనపై ఆధారపడినందున అట్టి ఉద్యోగం తనకు ఇప్పించాలని కోరారు.ఈ విధంగా వివిధ సమస్యలపై మొత్తం 165 దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, బీసి వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహ స్వామి, సిపిఓ సుబ్బారావు, ఏ.డి సర్వే ల్యాండ్ అధికారి నరసింహ మూర్తి,డి.పి.ఓ హరిప్రసాద్,గ్రౌండ్ వాటర్ అధికారి వేముల సురేష్, డి.ఎస్.ఓ ప్రేమ్ కుమార్, డి.ఎం సివిల్ సప్లై అధికారి కృష్ణ వేణి, ఎల్.డి.యం ఆర్.సత్యనారాయణ మూర్తి, అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి పంటను దళారులకు విక్రయించి మోసపోవద్దు

### మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి

### కేసముద్రం మార్కెట్లో మిర్చి కొనుగోళ్లను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి.



కేసముద్రం,జనవరి 27, మేజర్ న్యూస్ (సూర్య): రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన మిర్చి పంటను దళారులకు విక్రయించి మోసపోవద్దని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. సోమవారం వ్యవసాయ మార్కెట్ నందు మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మిర్చి కొనుగోలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ సంజీవరెడ్డి మాట్లాడుతూ... రైతులు తమ మిరప పంటను కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో విక్రయించి గరిష్ట ధర పొందాలని సూచించారు.మొదటి రోజు మార్కెట్ కు మిర్చి తేజ రకం 355 బస్తాలు విక్రయానికి రాగా గరిష్ట ధర క్వింటాలుకు రూ.13811 పలకగా, కనిష్ట ధర 10088, మోడల్ ధర రూ. 13729 పలికింది. మిర్చి తాలురకం 61 బస్తాలు విక్రయానికి రాగా గరిష్ట ధర క్వింటాలుకు రూ.6626, కనిష్ట ధర రూ.5889, మోడల్ రకం రూ.6259 పలికింది. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ రవాణా అథారిటీ సభ్యులు రావుల మురళి, మార్కెట్ డైరెక్టర్లు చిదురాల వసంతరావు, మహమ్మద్ అయూబ్ ఖాన్,వ్యాపార ప్రతినిధులు తోకల శ్రీనివాస్ రెడ్డి,వోలం మురళి, పరాంకుశం శ్రీహరి, మార్కెట్ సిబ్బంది తో పాటు పలువురు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేసిన ఆర్ఎస్పి నాయకులు



వర్ధన్నపేట.జనవరి27(మేజర్ న్యూస్ సూర్య):–తెలంగాణ అంబేద్కర్ సంఘం, ఆర్ఎస్పిప్రజా సంఘంల ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని ప్రధాన సమస్యలను పరిష్కరించాలని వరంగల్ కలెక్టర్ సత్యశారద దేవికి సోమవారం రోజున ప్రజవాణి లో వినతి పత్రం అందజేసిన ప్రజాసంఘాల నాయకులువర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో ని వర్ధన్నపేటలో అసంపూర్తిగా నిలిచిపోయిన ఇంటిగ్రేట్ మార్కెట్ కాంప్లెక్స్ పనులు పూర్తి చేయించాలని వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణం చేపట్టాలని. వర్ధన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి అనుభవజ్ఞులైన సీనియర్ వైద్యాధికారిని సూపరిండెంట్ గా నియమింపచేయాలని మరొక స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా బ్యాంకు బ్రాంచి ని ఏర్పాటు చేయాలనీ విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాసు కుమార్ తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వినర్ జంగిలి భాస్కర్ టిఎమ్ఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మార్పట్ల అంజయ్య ప్రభాకర్, కనుకయ్య వివేక్,రాజు, అమర్ లింగయ్య
ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# కార్మికులకు కనీస వేతనం 26వేలు అందించాలి



తొర్రూర్ జనవరి 27 మేజర్ న్యూస్(సూర్య) . తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26,000వేలు ఇవ్వాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ), మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి.తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్వపల్లి వెంకన్నలు డిమాండ్ చేశారు. టీ యూ సి ఐ రాష్ట్ర కమిటీ పిలుపు భాగంగా నేడు తోరూర్ మున్సిపల్ ఆఫీసు ముందు కార్మికుల ధర్నా నిర్వహించి కమిషనర్ శాంత కుమార్ కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ 2016 లో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పులు నేటికీ ఎందుకు అమలు చేయడం లేదని వారు అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర సరుకులు ధరలను దృష్టిలో పెట్టుకొని కార్మికుల వేతనాలు ప్రతినెల ఐదో తారీఖున ఇస్తూ 26000 ఇవ్వాలని అన్నారు. పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ కార్మికుల జీవితాలను కొవ్వొత్తిలా కరిగించుకుంటున్న మున్సిపల్ నీ పర్మినెంట్ చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మంగళపల్లి రామస్వామి,నాయకులు కుమార్,ఉప్పలయ్య చంద్రమ్మ శివ నరసింహ సోమయ్య శేఖర్ మురళి,రాములమ్మ, నరసమ్మ యాకమ్మ సోమక్కలి తదితరులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్పందించిన కమిషనర్ మాట్లాడుతూ సి డి ఎం ఎ తో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# ఆదిత్య సూపర్ మార్ట్ ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి






నర్సంపేట,జనవరి27, మేజర్ న్యూస్ (సూర్య):నర్సంపేట పట్టణానిలో నూతనగా ఏర్పాటు చేసిన ఆదిత్య సూపర్ మార్ట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి మార్ట్ ప్రారంభించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.అనంతరం ఆదిత్య సూపర్ మార్ట్ యాజమాన్యం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డినీ పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేట పట్టణం రోజు రోజు అభివృద్ధి చెందుతుంది, దానికి అనుగుణంగా ప్రజలకి నాణ్యమైన వస్తువులను తక్కువ లాభంతో అందించాలని కోరుకుంటూ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, నర్సంపేట సొసైటీ చైర్మన్ బొబ్బాల రమణారెడ్డి, ఓబీసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి,వేముల సాంబయ్య గౌడ్, గంధం నరేందర్, తుమ్మలపెల్లి సందీప్,గోపు మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పై దాడి చేసిన వ్యక్తి అరెస్ట్ 14 రోజుల జైలు శిక్ష

శాయంపేట, జనవరి 27, మేజర్ న్యూస్ సూర్య : గట్ల కానిపర్తి గ్రామంలో ఆదివారం ప్రభుత్వ%శీ% నిర్వహించిన సంక్షేమ పథకాల ప్రారంభోత్సవ సభలో అదే గ్రామానికి చెందిన బొమ్మకంటి ప్రశాంత్ (32 ) అతిగా మద్యం సేవించిన మత్తులో స్టేజి పై ఎమ్మెల్యే సత్యనారాయణ రావు సంక్షేమ పథకాలు అమలైన పత్రాలను లబ్ధిదారులకు అందిస్తుండగా కోడిగుడ్లతో దాడి చేసిన ప్రశాంత్ ను అదుపులోకి తీసుకొని అతని పైన కేసు నమోదు చేసి,పర్కాల కోర్టులో హాజరుపరుచగా మేజిస్ట్రేట్ నిందితుడైన ప్రశాంత్ కు 14 రోజుల రిమాండ్ విధించినట్లు సీఐ రంజిత్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై పరమేష్ మాట్లాడుతూ ఎవరైనా ఇలాంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే సహించేది లేదని, చట్టం పరిధిలో కటిన చర్యలు ఉంటాయని హేచ్చరించారు.




## నేడు వీరన్న హుండీ ఆదాయం లెక్కింపు



భీమదేవరపల్లి, జనవరి 27(మేజర్ న్యూస్ సూర్య):ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ హుండీ లెక్కింపు మంగళవారం నిర్వహిస్తామని ఈవో కిషన్ రావు తెలిపారు. ఉదయం ఆలయ ప్రాంగణంలో దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ అనిల్ ఆధ్వర్యంలో స్వామివారి హుండీని లెక్కించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సారి వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో టెండర్లు, భక్తుల కానుకలు కలిపి రూ.1 కోటికి పైగా వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు.

## తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సందెల విజయ్ కుమార్



కాజీపేట జనవరి 27 మేజర్ న్యూస్ (సూర్య) జిల్లా ఇంచార్జ్ మంత్రి, తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ నుండి వరంగల్ కి వచ్చే క్రమంలో తెలంగాణ ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ని కలిసేందుకు వచ్చిన శ్రీనివాస్ రెడ్డిని, 47 వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జంగా రాఘవరెడ్డి ముఖ్య అనుచరుడైన సందెల విజయ్ కుమార్ మంత్రివర్యులను పుష్పగుచ్చం ఇచ్చి సాధనంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించడం జరిగింది. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు స్టేషన్ ఘనాపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంటు సభ్యులు కడియం కావ్య కూడా ఉన్నారు, వీరిని కూడా సాధనంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసర్ల నగేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జంగా రాఘవరెడ్డి అనుచరులు సత్యవరం మధుకర్, గంగుల రాజిరెడ్డి, అశోక్, మహిళా నాయకురాలు మద్దెల శోభ, అర్చన, అనిత రెడ్డి, సురేందర్, వంశీ, విక్రం, మహేందర్ రెడ్డి, సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకులంలో అడ్మిషన్లు ప్రారంభం

### ప్రిన్సిపాల్ బి.శ్రీపాల



నర్సంపేట, జనవరి 27, మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట బాలికల మైనార్టీ గురుకులం లో వచ్చే విద్య సంవత్సరం 2025- 2026 గాను ఐదో తరగతి మరియు ఇంటర్ ఎంపీసీ, బైపిసి గ్రూపులో చదువుకొనే విద్యార్థుల కోసం మైనారిటీ మరియు నాన్ మైనారిటీ విద్యార్థుల 18 జనవరి 2025 నుండి దరఖాస్తు ఫారం లు తీసుకోవడం జరుగుతుంది అని ప్రవేశాల కొరకు www. Tgmreistela ngana.cgg.gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి శ్రీపాల తెలియజేశారు. వివరాల కొరకు. సెల్ నెంబర్ 7995057978 ను సంప్రదించాలని తెలిపారు.

## చలో వరంగల్ బిసి రాజకీయ యుద్ధ భేరిని విజయవంతం చేయండి.....గౌడ జెఎసి నాయకులు.




కాజీపేట జనవరి 27 మేజర్ న్యూస్ (సూర్య) ఫిబ్రవరి 2న లక్ష మందితో జరుగు బీసీ రాజకీయ యుద్ధభేరి, బహిరంగ సభకు గౌడ సంఘాల జేఏసీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని, ఆ సభకు గౌడలందరు మోకు ముస్తాదులతో తరలి వచ్చి యుద్ధభేరి మోగిద్దాంమని గౌడ జెఎసి నాయకులు తెలిపారు. కాజీపేట మీడియా పాయింట్ లో తెలంగాణ కల్లగీత కార్మిక సంఘం అధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉమ్మడి వరంగల్ జేఏసి నాయకులు బొనగాని యాదగిరిగౌడ్, జనగాం శ్రీనివాస్ గౌడ్, గట్టు నరేష్ గౌడ్ మార్క రవి గౌడ్ లు మాట్లాడుతూ బీసీలలో మన వంతు మనము సాధిద్దాం.. యుద్ధభేరికి నాంది పలుకుదాం, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ వారసుల సత్తా చాటుదాం. పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్లు తప్ప.. జనం మనది, బలం మనది ఏకమైతే జయం మనదేనని, గౌడ సంఘాల జేఏసీ పిలుపునిస్తుందని, "చలో గౌడ చలో వరంగల్" అని గౌడ సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింత రమేష్ గౌడ్, పులి మోహన్ గౌడ్, బుర సురేందర్ గౌడ్, బొల్లికొండ యాదగిరి గౌడ్, వడ్లకొండ రమేష్ గౌడ్, తీగల భారత్ గౌడ్, వల్లల గంగాధర్ గౌడ్, మేడం రాజేందర్ గౌడ్, క్రాంతి గౌడ్, జగన్ గౌడ్, రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ




కేసముద్రం,జనవరి 27, మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మానుకోట జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించి న నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను సోమవారం కేసముద్రం మండలం కల్వల లోని మోడల్ స్కూల్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి గుడిబోయిన గోపికృష్ణ మాట్లాడుతూ.. జాతీయవాదులందరూ తపస్ కు అండగా ఉండాలని,సంఘాన్ని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాగి సోమనరసయ్య చారి, వోమ సంతోష్,మండల శాఖ అధ్యక్షులు మండల రాజు,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసాద్ రావు, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మధ్యాహ్నా భోజన పథకం ప్రారంభం



### ముఖ్య అతిథులుగా హాజరైన హరికృష్ణ రైస్ ఇండస్ట్రీస్ కు చెందిన ఓలం కృష్ణమూర్తి, చిదురాల వసంతరావు..

కేసముద్రం జనవరి 27 మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్, కళాశాల సిబ్బంది,దాతల సహకారంతో 30 రోజుల పాటు విద్యార్థులకు మధ్యాహ్న భోజనము కార్యక్రమము నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమము ప్రధాన ఉద్దేశం విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడం, గైర్హాజరవుతున్న విద్యార్థుల సంఖ్యను డ్రాపౌట్స్ ను తగ్గించ డమని,ఉదయము,సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహించి విద్యా ప్రమాణాలను పెంపొందించి ఉత్తమ ఫలితాల సాధన కోసం కృషి చేయడం,కమిషనర్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆదేశాల ప్రకారము 90 రోజులు (యాక్షన్ ప్లాన్) కార్యా చరణను అమలుపరిచి ఉత్తమ ఫలితాలు సాధించడం, దూర ప్రాంతాల నుండి వచ్చే పేద విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరమని, ముఖ్యముగా గిరిజన బాలికలకు ఎంతో ప్రయోజనకరమని, విద్యార్థినీ విద్యార్థులు మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఎం. అజీజ్ బేగ్ తెలియజేశారు.

ఈ కార్యక్రమం తమ వంతు సహకారాన్ని అందించిన దాతలు హరికృష్ణ రైస్ ఇండస్ట్రీస్ యాజ మాన్యానికి,ముఖ్య అతిదులుగా హాజరై మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమాన్ని ప్రారంభించిన వోలం కృష్ణమూర్తి, చిదురాల వసంతరావు కు కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపక బృందం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు గుండమల్ల మధు,వి.కృష్ణ ప్రసాద్, వి.రమేష్ బాబు, ఓ. చంద్రప్రకాష్, కె.వీరన్న, సంతోష్ కుమార్, కొమ్మాలు, బాలకృష్ణ, సాంబరాజు, రామచందర్, సంతోష్ కుమార్,సుధాకర్, కార్యాలయ సిబ్బంది వేణు, నరేష్ కుమార్, వాహబ్, లీల, నరేష్ కుమార్,అలివేలు,వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా తిరుగుబాటు తప్పదు



### వాయిదాల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పూటకోమాటతో ప్రజలను మోసం

### ప్రభుత్వ తీరుతో ప్రజాగ్రహం- ఒత్తిడిలో అధికారులు

### రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు ఝూటా చేసిన కాంగ్రేస్ ప్రభుత్వం

### బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట, జనవరి 27, మేజర్ న్యూస్ (సూర్య): సంక్షేమ పథకాల అమలుపై మాట మార్చిన రేవంత్ సర్కార్ను ప్రజలు నిలదీసి రోజులు దగ్గరలోనే ఉన్నాయని ,వంద రోజుల్లో అన్ని హామీలు అమలు చేస్తామని చెప్పి 400 రోజులు దాటిన ఇప్పటికీ సంక్షేమ పథకాల అమలుపైన ప్రజలకు స్పష్టత ఇవ్వని ఆ సమర్థ సర్కారు కాంగ్రెస్ సర్కార్ అని ఎద్దేవా చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుపైన తీసుకుంటున్న అస్పష్టమైన విధానాలతో అధికారులు పని ఒత్తిడి పెరిగి తీవ్ర మానసిక వేదనకు గురి అవుతున్న ప్రజలలో మాత్రం ఉద్యోగుల పట్ల గౌరవం తగ్గిపోతుంది అని అన్నారు.కేవలం ఒక్క శాతం ప్రజలకు మాత్రమే సంక్షేమ పథకాలు ప్రారంభించి 99% మంది తెలంగాణ ప్రజలను నిరాశపరిచిన రేవంత్ సర్కార్ కు ప్రజలు బుద్ధి త్వరలోనే బుద్ధి చెబుతారు.మండలానికి ఒక చిన్న గ్రామాన్ని ఎంచుకుని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామ%శీ%టున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇదే పద్ధతిలో రాష్ట్రం లోని అన్ని గ్రామాలలో అర్హులైనా ప్రతి ఒక్కరికీ అందించాలని అని డిమాండ్ చేశారు.మీరు ప్రారంభించిన పథకాల అమలు పట్ల ప్రజలు విశ్వాసం కోల్పోయారు.జనవరి 26 నుండి 4 పథకాలు తెలంగాణ ప్రజలందరికీ అందిస్తామని చెప్పి నేడు మాట మార్చింది. ఫిబ్రవరి మొదటి వారం నుండి మార్చి 31 వరకు అమలు చేస్తామని చెప్పడంలో తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న మోసం తీరును ప్రజలు గమనిస్తున్నారు.రేవంత్ సర్కార్ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదు, ముఖ్యంగా రైతులకు రుణమాఫీ 30 శాతం మాత్రమే చేసింది, బోనస్ 10% కన్నా ఎక్కువ చెల్లించలేదు, రైతు భరోసాపై మాట తప్పింది రైతులు పండించిన పంటకు మద్దతు ధర చెల్లిస్తానని రైతులను మోసం చేసింది.ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో రైతు కూలీలను దగా చేసింది కౌలు రైతులకు రైతు భరోసాలో భరోసా లేకుండా చేసింది.గ్రామ సభలలో ప్రజలు చూపించిన నిరసన ప్రారంభం మాత్రమే భవిష్యత్తులో సంక్షేమ పథకాలు అన్ని గ్రామాలలో అమలు చేయకపోతే గెలిచిన ఎమ్మెల్యేలు గ్రామాలలో తిరగలేరు.ఇప్పటికే మీరు మోసం చేసిన మహిళలు, రైతులు, నిరుద్యోగులు యువకులు, ఉద్యోగులు ఈ ప్రభుత్వం పై వ్యతిరేకతను చూపిస్తున్నారు,సంక్షేమ పథకాలను అన్ని గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలకు అందించాలి లేనిచో ప్రభుత్వం భవిష్యత్తులో ప్రజల నుండి తీవ్ర నిరసనను ఎదురుకుంటుంది అని హెచ్చరించారు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.

# సమాజంలో అందరూ సమానమే

### తరిగొప్పుల ఎస్సై గుగులోత్ శ్రీదేవి

తరిగొప్పుల జనవరి 27 మేజర్ న్యూస్ సూర్య స్రీ పురుషులు అనే తేడా లేకుండా చట్టం ముందు ప్రతి ఒక్కరూ సమయమే అని తరిగొప్పుల మండల ఎస్సై శ్రీదేవి అన్నారు మండల కేంద్రంలో సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర సామాజిక న్యాయ మండలి కార్యాలయాన్ని వారు ప్రారంభించారు అనంతరం ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ స్రీ పురుషులు అనే బేధం లేకుండా భారతదేశంలో ప్రతి ఒక్కరికి సమానమైన న్యాయం జరుగుతుందని వారు తెలిపారు సమాజంలో బడుగు బలహీన వర్గాలు కాకుండా కుల వివక్ష లింగ వివక్ష లేకుండా ప్రతి ఒక్కరికి సామాజికంగా సమానమైన న్యాయం జరుగుతుందని ప్రతి ఒక్కరూ తమ తమ హక్కులను ఎవరిపై ఆధారపడకుండా గౌరవప్రదంగా తమ హక్కులను వినియోగించుకోవాలని వారు సూచించారు ఎవరికైనా అన్యాయం జరిగితే వారి కోసమే మానవ హక్కుల న్యాయమండలి వారి పక్షాన నిలిచి పోరాడుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు చెరుకు రమేష్ మండల అధ్యక్షుడు నామ్ రాజశేఖర్ పటేల్ జూమ్లాల్ శ్రీనివాస్ మైలారం పద్మావతి సుజాత ప్రభాకర్ విజయ చరణ్ గణేష్ సుమతి మల్లికార్జున్ సత్తయ్య రాకేష్ రవికుమార్ రాజేందర్ మల్లేష్ వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## నారాయణరెడ్డి పార్థివ దేహం పై పూలమాలవేసి నివాళులర్పించిన కీర్తి రెడ్డి





శాయంపేట, జనవరి 27, మేజర్ న్యూస్ సూర్య : శాయంపేట మండలం లోని కొప్పుల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గోలి నారాయణరెడ్డి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నారాయణరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. అనంతరం పత్తిపాక గ్రామానికి చెందిన దుర్శెట్టి బిక్షపతి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన విషయాన్ని తెలుసుకొని బిక్షపతి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.ఆమె వెంట జిల్లా ఉపాధ్యక్షులు రాయ రాకుల మొగిలి,మండల అధ్యక్షులు నరహరిశెట్టి, రామకృష్ణ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి,బూత్ అధ్యక్షులు పున్న%శీ% సాంబయ్య, ఎర్ర తిరుపతిరెడ్డి, తదితరులున్నారు.

## ఉపాధ్యాయుడు బోళ్ల దురేష్ కు గ్రామస్తుల సన్మానం



కేసముద్రం,జనవరి 27, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ నందు తెలుగు భాష ఉపాధ్యా యునిగా పనిచేస్తున్న బోళ్ళ దురేష్ ను గ్రామ పెద్దలు ,యువజన నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. గతంలో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య చాలావరకు తగ్గింది.ఇది గమనించిన ఉపా ధ్యాయుడు బోళ్ళ దురేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న సంకల్పంతో గత విద్యా సంవత్సరం గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి పాఠశాలలో చదివే వయస్సు కలిగిన పిల్లల తల్లిదండ్రులకు పాఠశాల మీద నమ్మకాన్ని కలిగించడం తో పాటు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లకు పంపడానికి గల కారణాలను తెలుసుకొని అదే రకమైన పరిస్థితులను ప్రభుత్వ పాఠశాలలో సైతం కల్పిస్తామని హామీ ఇచ్చారు.తమ హామీకి కట్టుబడి పనిచేయడం వలన 25 మంది విద్యార్థులు ఉన్న పాఠశాల ప్రస్తుతం 60 మందికి చేరిందంటే దానికి ప్రధాన కారకులు తెలుగు భాష ఉపాధ్యాయుడు బోళ్ల దురేష్, ఉపాధ్యాయ బృందం కృషి అని గ్రామస్తులు కొని యాడారు.ఇదేవిధంగా కష్టపడి ప్రభుత్వ పాఠశాలల మీద నమ్మకాన్ని పెంచాలని, మరికొన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఆదర్శంగా నిలవాలని ఈ సందర్భంగా గ్రామస్తులు కోరారు.

# వి ఓ ఏ లకు కనీస వేతనం ఇవ్వాలి

### యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు మారపల్లి మాధవి



నర్సంపేట, జనవరి 27, మేజర్ న్యూస్ (సూర్య):గ్రామీణ ప్రాంతాల్లో మహిళ సంఘాల బలోపేతానికి మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగడానికి ఉపయోగపడుతున్న వి ఓ ఏ లకు రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని వి ఓ ఏ ల (బి ఆర్ టి యు అనుబంధ) సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మారపల్లి మాధవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు వి ఓ ఏ ల వరంగల్ జిల్లా కమిటీ సమావేశం నర్సంపేట గ్రీన్ రిసార్ట్ లో జిల్లా అధ్యక్షుడు పోలదాసరి దాసరి రమేష్ అధ్యక్షతన జరిగింది .ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షురాలు మారపల్లి మాధవి, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు పాల్గొన్నారు. ఈ సందర్భముగా మారపల్లి మాధవి మాట్లాడుతూ విధి నిర్వహణలో పని ఒత్తిడికి గురై అనేకమంది వి.ఓ. ఏ లు అనారోగ్య పాలై, ప్రమాదాలకు గురై మరణిస్తున్నారని అని అన్నారు. అట్టి కుటుంబం వీధిపాలవుతుందని ప్రభుత్వం ప్రమాద బీమా, హెల్త్ ఇన్సూరెన్స్ లాంటి కనీస సౌకర్యాలు కల్పించాలని ఆదుకోవాలని, వి ఓ ఏ లకి సెర్ ఫ్ నుండి ఐడి కార్డులు, రాష్ట్రవ్యాప్తంగా ఒకే డ్రెస్ కోడ్ ఫార్మల్ యూనిఫార్మ్ ఉండాలని అన్నారు.బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తానని ప్రకటనలకే పరిమితం అయిందని మహిళలు చైతన్యపరిచి ఆర్థిక ఎదుగుదలకు దోహదపడుతున్న వి ఓ ఏ లకే కనీస వేతనం లేనప్పుడు మహిళలను కోటీశ్వరులు ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఎన్నికల్లో ప్రతి మహిళ కు 2500 గౌరవ భృతి ఇస్తామని చెప్పి ఇప్పటికీ అమలులో లేదని అన్నారు ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి కరుణ ,జిల్లా కోశాధికారి ఏకాంబరం, జిల్లా కమిటీ సభ్యులు యాకస్వామి, రాధిక ,రాణి ,మహేందర్ ,శ్రీలత, నిర్మల, స్రవంతి, లక్ష్మణ్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసే - కాంగ్రెస్‌లో చేరికలు

### - కాంగ్రెస్ తోనే బడుగు బలహీనులకు న్యాయం
### - ఎమ్మెల్యే రామచంద్రనాయక్ సారధ్యంలో అభివృద్ధి పథంలో నియోజకవర్గం
### - కాంగ్రెస్ జిల్లా నాయకులు నూకల శ్రీ రంగారెడ్డి



మరిపెడ,జనవరి 27,మేజర్ న్యూస్(సూర్య):కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,ప్రజలకు అందిస్తున్న సంక్షేమాలు చూసి కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీనులకు న్యాయం చేకూరుతుందని వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్లోకి వస్తున్నట్లు కాంగ్రెస్ జిల్లా నాయకులు నూకల శ్రీ రంగారెడ్డి అన్నారు. సోమవారం మరిపెడ మండలం ఎద్దెర్ల గ్రామానికి చెందిన60 మందికి పైగా వివిధ పార్టీల కార్యకర్తలకు ఆయన స్వగృహంలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీ రంగారెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.ఎమ్మెల్యే రామచంద్రనాయక్ సారధ్యంలో డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకెళుతుందని, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమాలు అందిస్తూ ముందు సాగుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డు పథకాలను నిరుపేదలకు నిజమైన అర్హులకు చేకూర్చాలని,పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్క కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ మరువదు అని గుర్తుచేశారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గోపి మధుసూదన్,ఉపాధ్యక్షుడు అర్వపల్లి బిక్షం,మాజీ సర్పంచ్ అనూష వెంకన్న, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వేయి గొంతులు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి -గబ్బెట శ్రీనివాస్



కాజీపేట జనవరి 27 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మండల పరిధిలోని బాబుక్యాంప్ సిద్దార్థ నగర్ లో గబ్బెడి శ్రీనివాస మాదిగ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ లక్ష డపులు, వేయి గొంతులు మాదిగ మహా జనుల వేదిక కు సంబంధించి డప్పు చాటింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగ మహా జనుల వేదిక బాబుక్యాంప్, సిద్ధార్థ నగర్ కుల పెద్దలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మాదిగ మహా జనుల వేదిక కన్వీనర్ దెబ్బట శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ఏ బి సి డి వర్గీకరణ అమలు చేయాలని ఫిబ్రవరి 7వ తేదీన చలో హైదరాబాద్ లక్ష డబ్బులు వెయ్యి గొంతికల కార్యక్రమంలో ప్రతి గడప నుండి డప్పు చేత పట్టుకుని ప్రతి ఒక్కరు ఇంకొకరిని వెంట పెట్టుకొని తరలిరావాలని, వాడవాడల్లో డప్పుల దరువు వేసుకుంటూ ప్రచారం నిర్వహించి మాదిగలను అధిక సంఖ్యలో హైదరాబాద్ లో జరగనున్న లక్ష డబ్బులు వెయ్యి గొంతుల మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ మహా జనుల వేదిక నాయకులు బొల్లె కుమార్, ఆరూరి సాంబయ్య, పసునూరి మనోహర్, ఇమ్మడి రవి, సిరిపాక కుమార్, మాచర్ల ప్రభాకర్, పరిగెల వినయ్, కుమ్మరి కోటిలింగం, కుమ్మరి సాంబయ్య, రమేష్, గాదపాక రాజు, రాజారపు రాజు, చంద్రమౌళి, మార్కు పీటర్, మల్లమారి లింగమూర్తి, కనుకూరి సారయ్య, కందుకూరి వెంకటస్వామి, గాదెపాక శ్రీకాంత్, కుమ్మరి శ్రీనివాస్, కుమ్మరి సంపత్, కన్నూరి నరేష్, కన్నూరి చిన్న, ప్రశాంత్, గిన్నారపు గోపి, మల్లమారి జంపి, మంతిని విక్రమ్, మల్లమారి శ్రీకాంత్, మైస శంకర్, కొలుగురి రాజేష్, జిడి శ్రావణ్, ఎడెల్లి మనోహర్, గుడ్డేటి గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రం సందర్శించిన పి ఆర్ సి టీం

### ధర్మసాగర్ వైద్యాధికారి ఎస్ గోపీనాథ్







ధర్మసాగర్ జనవరి 27 ( మేజర్ న్యూస్) ధర్మసాగర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంతోపాటు ఉనికిచర్ల సబ్ సెంటర్లను పిఆర్సిటి సభ్యులు సోమవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. టీం లోని సభ్యులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ధర్మసాగర్, ఉనికిచర్ల సబ్ సెంటర్లోని వైద్యుల పనితీరు, రికార్డులు ఎలా మైంటైన్ చేస్తున్నారు అన్న విషయాలపై ఆసుపత్రి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వటంతో పాటు ప్రభుత్వ వైద్యం నిరుపేదలకు అందేలా ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని దీనిపట్ల వైద్యులు అంకితభావంతో పనిచేయాలని వారు కోరారు. ఈ పాపులేషన్ రీసెర్చ్ టీం సభ్యులైన శ్రావణ్ కుమార్ రాజ్ కుమార్లు సబ్ సెంటర్లో ధర్మసాగర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. పిఆర్సి (పాపులేషన్ రీసెర్చ్ టీం) వెంట ధర్మసాగర్ వైద్యాధికారి ఎస్ గోపీనాథ్, ఆయుర్వేదిక్ వైద్యాధికారి డాక్టర్ జగదీశ్వర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న మిత్రులు



శాయంపేట, జనవరి 27, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన ఎండి అబేధ గత కొంతకాలంగా అనారోగ్య తో హైదరాబాదులోని నిమ్స్ హాస్పటల్లో చికిత్స తీసుకోగా విషయం తెలుసుకున్న తనతోపాటు 2003-04 సంవత్సరంలో చదువుకున్న పదవ తరగతి మిత్రులు, ఉపాధ్యాయులు కలిసి రూ.18,500 ఆర్థిక సహాయాన్ని సోమవారం అభేదాకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల కాలంగా చదువుకున్న మిత్రులము ఉపాధ్యాయులము కలిసి ఒక వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసి అట్టి వేదిక ద్వారా మంచి చెడులను గ్రూపులో తెలియపరిస్తే అందుకు అనుగుణంగా మిగతా మిత్రులు,ఉపాధ్యాయులు స్పందిస్తూ వారికి తోచిన విధంగా సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, ప్రశాంత్,కర్ణాకర్, రాజు,పునేష్ నాగేశ్వరరావు,సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులను మరోసారి మోసం చేసేందుకే యూపీఎస్



పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి

మరిపెడ,జనవరి 27,మేజర్ న్యూస్(సూర్య):కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1 నుంచి యూనిఫైడ్ పింఛన్ స్కీమ్ అమలు చేయడం ఉద్యోగులను మోసం చేయడమేనని పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్ష,కార్యదర్శులు కీసర రమేష్ రెడ్డి,లింగాల మహేష్ గౌడ్ తెలిపారు.యూపీఎస్ విధానం రద్దు చేసి..ఓపీఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర సంఘం పిలుపు మేరకు మధ్యాహ్న భోజన విరామ సమయంలో లో మరిపెడ తహసిల్దార్ డి.సైదులు మండల శాఖ పక్షాన వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల నుంచి కంట్రిబ్యూషన్ వసూలు చేసి పింఛన్ అమలు చేయడాన్ని తాము తీవ్రంగా వ్యతి రేకిస్తున్నట్టు చెప్పారు.కొత్తగా అమలు చేసే యూపీఎస్ విధానంతో ఇప్పటివరకూ కేంద్ర,రాష్ట్ర ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ రూపంలో యన్పీఎస్ ట్రస్ట్ ద్వారా జమ అయిన రూ.10.5 లక్షల కోట్ల నిధులు కార్పొరేట్ చేతుల్లోకి వెళ్లనున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం మరోసారి ఉద్యోగుల సంక్షేమం, కుటుంబ సామాజిక భద్రత ఆలోచించకుండా కేవలం స్టాక్ మార్కెట్ ద్వారానే ఉద్యోగి భవితవ్యాన్ని నిర్ణయించే యూపీఎస్ విధానం సరికాదన్నారు. రాజ్యాంగం ఆర్టికల్ 21 ద్వారా కంట్రిబ్యూషన్ లేని పింఛన్ ఒక హక్కుగా ఉందని గుర్తుచేశారు.తెలంగాణ రాష్ట్రం లో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు లింగయ్య, సునిల్ కుమార్,దత్తప్రసాద్, కరుణాకర్,క్రిష్ణా రెడ్డి,నామా, విజయ్ కుమార్,రవి,హరి,లెనిన్,శ్రీను,మురళీ,ప్రకాశ్,సురేష్, వెంకటేశ్వరరావు,సందీప్ కుమార్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మను అవహేళన చేయడం సరికాదు

### కేంద్రమంత్రి మాటలను వెనక్కి తీసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల సంపత్



భీమదేవరపల్లి, జనవరి 27(మేజర్ న్యూస్ సూర్య):మాజీ ప్రధాని ఇందిరా గాంధీని అవహేళన చేసి మాట్లాడడం సరికాదని కాంగ్రెస్ పార్టీ భీమదేవరపల్లి మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల సంపత్ మండిపడ్డారు. ఇందిరా గాంధీ పై కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్రమంత్రి స్థాయిలో ఉండి ఇందిరమ్మ పేరు పెడితే డబ్బులు ఇవ్వమని బండి సంజయ్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. ఇందిరమ్మను మాటంటే ప్రజలు ఊరుకోరని, ఇందిరా గాంధీకి దేశమంతా అభిమానులు ఉన్నారన్నారు. గరీబి హటావో నినాదంతో పేదలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఇందిరా గాంధీకే దక్కుతుందన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# కేసముద్రంలో పట్టపగలే చోరీ...



### జ్యువలరీ షాపులో రూ.1.2 లక్షల విలువైన బంగారు చైన్ తస్కరింపు

### నిందితుడుని పట్టుకుని దేహశుద్ధి చేసిన గ్రామస్తులు

### పోలీసులకు అప్పగింత..?

కేసముద్రం,జనవరి 27, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల కేంద్రం,ఉప్పరపల్లి రోడ్డులోని గాయత్రి జ్యూవలరి షాపులో ఓ వ్యక్తి యజమానిని మభ్యపెట్టి చోరీకి పాల్పడి రూ.1.2 లక్షల విలువైన బంగారు చైనును తస్కరించిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది.గాయత్రి జువెల్లరీ షాపు యజమాని బోగోజు వేణు తెలిపిన వివరాల ప్రకారం.. షాపులోకి ఓ గుర్తు తెలియని వ్యక్తి వచ్చి తమ ఇంట్లో ఫంక్షన్ ఉందని, తులంన్నర బంగారు చైన్ కావాలి చూపించండి అని కోరాడు. షాపు యజమాని వేణు సదరు వ్యక్తికి చైను చూపించగా నిందితుడు షాపులో ఉన్న అద్దంలో మెడకు పెట్టుకుంటున్నట్లు నటించి హఠాత్తుగా చైను తో పరుగు లంకించాడు. దీంతో షాక్ కు గురైన షాపు యజమాని వేణు, అతని సోదరుడు నాగేశ్వర చారి తో పాటు విషయం తెలుసుకున్న పలువురు వ్యక్తులు నిందితుని వెనక పరిగెత్తి సాయిబాబా గుడి సమీపంలో దొరకపట్టి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. కాగా నిందితుడు తనది ఖమ్మం జిల్లా,కూసుమంచి మండలం లోని కిష్టాపురం గ్రామం అని చెప్పినట్లు సమాచారం.ఐతే నిందితుడు పట్టపగలే మండల కేంద్రంలోని బంగారం షాపులో చోరీకి పాల్పడడంతో జువెలరీ షాపుల యజమానులు ఏమి చేయాలో తెలియక,తమ షాపులను ఎలా నడిపేది అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఎస్ ఐ మురళీధర్ రాజ్ మాట్లాడుతూ.. గాయత్రి జువెలరీ షాప్ యజమాని వేణు తనను మభ్యపెట్టి ఓ వ్యక్తి తమ షాపు నుండి బంగారు చైనును పట్టుకొని పారిపోయాడని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా షాపుకు కాని, ఇంటికి గాని వచ్చి అనుమానాస్పదంగా ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు.

## పూజారి లక్ష్మీనారాయణ మృతి



వరంగల్ టౌన్ ,జనవరి 27, మేజర్ న్యూస్ సూర్య, వరంగల్ నగరంలోని 14 డివిజన్ ఇందిరమ్మ కాలనీ (ఫేస్ టు) గ్రామానికి చెందిన హనుమాన్ పూజారి మాడిశెట్టి లక్ష్మీనారాయణ( 60) సంవత్సరాలు సోమవారం మృతి చెందారు. ఇందిరమ్మ (పేస్ టు) కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వరంగల్ భాషా భాయ్ సమాచారం ఇవ్వగా 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్. మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ వారి నివాసానికి వెళ్లి భౌతికాయానికి పూలమాలవేసి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబంలో పెద్దదిక్కు కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు పస్తం శంకర్, ఎస్టీ సెల్ డివిజన్ ప్రెసిడెంట్ పులిచేరి రామకృష్ణ, ఏనుమాముల గ్రామ అధ్యక్షుడు సౌరం చిన్ని, బాలాజీ నగర్ గ్రామ అధ్యక్షుడు కడెం కుమార్, ఎస్సార్ నగర్ గ్రామ అధ్యక్షుడు మచ్చుర్ల స్టాలిన్, ఎన్టీఆర్ నగర్ గ్రామ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్, సీనియర్ నాయకులు సౌరం సుభాష్, సౌరం అభిలాష్ , కోగిల సుధాకర్, కోలేపాక సత్యం ,దస్రు నాయక్, పురాణం రవి ,గంధం సారంగపాణి, తదితరులు పాల్గొన్నారు

## రైతు భరోసా డబ్బులు జమ



భీమదేవరపల్లి, జనవరి 27(మేజర్ న్యూస్ సూర్య):ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా మండలంలోని ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఆదివారం ఆయా గ్రామాల్లో సంక్షేమ పథకాలు ప్రారంభించారు. ఇందులో భాగంగా ఎంపిక చేసిన భీమదేవరపల్లి మండల కేంద్రంలోని రైతులకు మాత్రమే రైతు భరోసా ఆ గ్రామ రైతుల ఖాతాల్లో సోమవారం జమ చేసారు. గ్రామసభలో 456 మందిని అర్హులుగా గుర్తించారు. కాగా 412 మంది రైతుల ఖాతాల్లో మాత్రమే రూ.55,07,304 లు రైతు భరోసా డబ్బులు జమ చేశారు. ఈ మేరకు మండల వ్యవసాయ విస్తరణ అధికారిని పద్మ తెలిపారు.

# హలో ముదిరాజ్ - చలో వరంగల్ పోస్టర్ రిలీజ్ చేసిన శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్





**-ఫిబ్రవరి 2న బీసీ యుద్ధభేరి**

**-సభకు వారి సంఖ్యలో తరలి రానున్న ముదిరాజులు**

**-బీసీలకు ఇప్పటివరకు మంత్రిత్వ శాఖ పెట్టలేదు**

**-బీసీలను కులాలతో తిడితే బీసీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి**

**-శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్**

హనుమకొండ , జనవరి 27 ,మేజర్ న్యూస్ సూర్య,హలో ముదిరాజ్ చలో వరంగల్ తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో పోస్టర్ ను తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ఆవిష్కరించారు. ఫిబ్రవరి 2న హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ మైదానంలో జరుగుతున్న బీసీ యుద్ధభేరికి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ముదిరాజ్ బిడ్డలు చాలా పెద్ద ఎత్తున పాల్గొనబోతున్నారు ఏ పార్టీ చూసిన బీసీలను అణగదొక్కుడు తప్ప చేసిందేమీ లేదు మన పవర్ ఏంటో చూపించాల్సిన అవసరం ఉంటుంది తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసినా బీసీ వాదం బలంగా ఉంది ఇప్పుడు ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ సభల వరకు వచ్చాము ఈ సభ కూడా సూపర్ సక్సెస్ కాబోతోంది. 1831 తర్వాత ఇప్పటికీ కుల గణన జరగలేదు అప్పుడు బ్రిటిష్ పాలకులు చేసిన కుల గణన తప్ప ఇప్పటికీ చేయలేకపోతున్నారు 2011లో కులగనున చేసినా కూడా అది పెద్దగా ఉపయోగం లేకుండా పోయింది ఇప్పుడున్న ఎన్డీఏ సర్కార్ దానిని కొనసాగించడం లేదు. అప్పటికి ఇప్పటికీ బీసీలను చిన్న చూపుగానే చూస్తున్నారు అన్ని రాజకీయ పార్టీలు ఇప్పుడిప్పుడే బీసీలు పైకి ఎదుగుతున్నారు అందరూ కలిసి కొట్లాడితే రాజ్యాధికారం రావడం పెద్ద సమస్య ఏమి కాదు. జనాభా ప్రతిపాదికన లెక్కలు తీయాలి తెలంగాణ రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ పేరుతో 10% అగ్రవర్ణాలు కొల్లగొడుతున్నారు వాళ్ళ జనాభాకు తగ్గట్టుగా ఈడబ్ల్యూఎస్ ఇవ్వాలి అగ్రవర్ణాలలో ఉన్న పేదలకు ఈడబ్ల్యూఎస్ వర్తింప చేయాలి అప్ టు 10% కానీ మొత్తం 10% వర్తింప చేస్తా ఉన్నారు కేంద్రంలో కొన్ని రాష్ట్రాలలో దీనితో బిసి విద్యార్థులు బీసీ నిరుద్యోగులు సర్వం కోల్పోతున్నారు ఇప్పుడు రిజర్వేషన్లు ఎవరికి అందుతున్నాయి. ఇప్పుడు అన్ని పార్టీలు బీసీల రాగం ఎత్తుకుంటున్నాయి కానీ బీసీల కోసం కొట్లాడుతున్న లీడర్లను అప్రిషియేట్ చేస్తూనే వాళ్ళను ఒక కంట కనిపెడతా ఉన్నాం.అదేవిధంగా ప్రతి బీసీ ప్రజాప్రతినిధి %టవఎ% 2 న జరిగే సభను సక్సెస్ సాధించాలని ఉవ్విళ్లూరుతున్నారు.హన్మకొండ హరిత హోటల్ లో జరిగిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ పోస్టర్ ఆవిష్కరణలో స్టేట్ జనరల్ సెక్రెటరీ అశోక్ మరియు పెద్దఎత్తున ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనపై దున్నపోతుకు వినతి పత్రం ఇచ్చిన బిఆర్ఎస్ నాయకులు



**సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందిన రాష్ట్ర ప్రభుత్వం**

**బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ**

శాయంపేట, జనవరి 27, మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, ప్రజా సమస్యలను పట్టించుకోకుండా బిఆర్ఎస్ పార్టీ నాయకులను విమర్శించడంలోనే నిమగ్నమైందని బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ విమర్శించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సాధ్యం కానీ హామీలతో అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం చెందిందని ఆరోపించారు. 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ కు నివాళులర్పించని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, గణతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానని చెప్పిన ముఖ్యమంత్రి మాట మారుస్తూ పాలనలో కాలయాపన చేయడం సిగ్గుచేటు అన్నారు. ప్రజలకు ఇస్తానన్న హామీలను ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల పంపిణి, రైతు భరోసా వంటి మోసపూరిత వాగ్దానాలు చేసి బీద ప్రజలకు అందకుండా చేస్తున్నారని, కేవలం స్థానిక సంస్థల ఎన్నికల ను దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలకు లాభాన్ని చేకూర్చే పథకాలే తప్ప, పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఏమాత్రం లాభం చేకూర్చే పథకాలు కావని అన్నారు. ప్రజా పాలన అని చెప్పుకుంటూ కాలయాపన చేయకుండా నిజమైన పరిపాలన అందజేయాలని ప్రభుత్వానికి సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని దున్నపోతుకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో మైలారం గ్రామ మాజీ సర్పంచ్ అరికెళ్ల ప్రసాద్, మండల యూత్ అధ్యక్షులు మారేపల్లి మోహన్, చల్లా శ్రీనివాస్ రెడ్డి, పసుల ప్రవీణ్, మస్కసదయ్యా, ఎండి రాజ్ మహమ్మద్, నమిత భాజీ అశోక్, అరికెళ్ల వెంకట్, ఎండి రియాజ్, తదితరులు పాల్గొన్నారు.